ప్రజాశక్తి

ఆదివారం 17 నవంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పరిశీలన మందగమనం

రేపటితో ముగియనున్న పట్టభద్రుల ఓటు దరఖాస్తు పరిశీలన ప్రక్రియ - 23న డ్రాఫ్టు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి మార్చిలో జరగనున్న ఎన్నికల్లో ఓటేసేందుకు దరఖాస్తు చేసుకున్నవారి పత్రాల పరిశీలన మందగమనంగా జరుగుతోంది. క్షేత్రస్థాయి అధికారులు ఈ ప్రక్రియపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదని విమర్శలు వస్తున్నాయి. ప్రతి దరఖాస్తునూ సంబంధిత దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి పరిశీలించాలని ఉన్నతాధికారులు సూచించినా ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకుని సచివాలయానికి రావాలని బిఎల్‌వోలు కోరుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి. బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో సంబంధిత ఓటరు ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించాలని స్పష్టమైన ఆదేశాలున్నా ఇవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. అంతేగాక డిగ్రీకి సంబంధించిన ఒరిజనల్ ధ్రువపత్రాలను మాత్రమే పరిశీలించాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. డిగ్రీ ప్రొవిజనల్ లేదా ఒరిజినల్ డిగ్రీ అటెస్టేషన్ సరిపోతోందని, టెన్తు, ఇంటర్ అవసరం లేదని చెప్పినా కొంతమంది క్షేత్రస్థాయిలో అన్ని ధ్రువపత్రాలు కావాలంటున్నారు.

విశ్వ విద్యాలయాల ద్వారా 2021 నవంబరు ఒకటో తేదీకి ముందు డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటర్లుగా అర్హులుగా ప్రభుత్వం నిర్ధేశించింది. క్షేత్రస్థాయిలో పరిశీలించిన దరఖాస్తులను సోమవారం సాయంత్రం లోగా ఎలక్ట్రోరల్ రెవెన్యూ అధికారి కార్యాలయానికి చేర్చాలి. దరఖాస్తుల ఖరారుకు ఈనెల 20వ తేదీ చివరి తేదీగా నిర్థారించారు. అయితే ఆన్‌లైన్ ద్వారా మొత్తం 2.83 లక్షల దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 1.50 లక్షల దరఖాస్తుల పరిశీలన మాత్రమే పూర్తయింది. ఇంకా రెండ్రోజుల వ్యవధిలో 1.33 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాల్సి ఉంది. బిఎల్‌వోల మందగమనంపై అధికారులు అసంతృప్తిగా ఉన్నారు. చివరికి ఎవరి దరఖాస్తు ఖరారు చేస్తారో? ఎవరివి తిరస్కరిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలో 3.23 లక్షల దరఖాస్తులను పరిశీలనకు తీసుకున్నారు. వీటిల్లో ఆన్‌లైన్ ద్వారా 2,83,433 దరఖాస్తులు, ఆఫ్‌లైన్ ద్వారా 40 వేల దరఖాస్తులు వచ్చాయి. ఆఫ్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌కె ఖాజావలి తెలిపారు. రెండు జిల్లాలకు కలిపి గుంటూరు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఎన్నికల అధికారిగా ఉన్నారు. దరఖాస్తుల పరిశీలన తరువాత నవంబరు 23న డ్రాఫ్టు నోటిఫికేషన్ జారీ చేస్తారు. డిసెంబరు 9 వరకు అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు చేపడతారు. ఈ నేపథ్యంలో ఈనెల 23 నుంచి వచ్చే నెల 9వ వరకు మరోసారి దరఖాస్తులు సమర్పించేందుకు అభ్యర్థులు సన్నాహాలు చేస్తున్నారు. 9వ తేదీ వరకు తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి డిసెంబరు 30న తుది జాబితా ప్రచురిస్తారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేయలేకపోయిన వారికి మరో అవకాశం ఉందని 23 నుంచి 9 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పోటీలో ఉన్న ఒక అభ్యర్థి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

మాట్లాడుతున్న బిసి సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

డిఎస్‌సి ఉచిత శిక్షణను ప్రారంభించిన రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత

ప్రజాశక్తి-గుంటూరు

రానున్న అయిదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. స్థానిక రాజగారితోటలోని బిసి స్టడీసర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత డిఎస్‌సి శిక్షణను ఆమె శనివారం ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ సిఎంగా చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పైనే చేశారని, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి నిర్ణయించారని చెప్పారు. సిఎం స్ఫూర్తితో తాను కూడా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు ఫైల్‌పై సంతకం చేసినట్లు తెలిపారు. 26 జిల్లాల్లోనూ బీసీ స్టడీసర్కిళ్ల ఆధ్వర్యంలో డీఎస్సీ ఉచిత కోచింగ్ అందచేస్తున్నామన్నారు. రెండు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందని, అభ్యర్థులకు నెలకు రూ.1500 స్టయిఫండ్, రూ.1000 పుస్తకాల కొనుగోలుకు అందజేస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో అవకాశం లభించని వారికోసం ఆన్‌లైన్‌లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ అందివ్వనున్నట్లు వెల్లడించారు. ఇందుకు అభ్యర్థులు వారికి వీలున్న సమయంలో క్లాసులు వినేలా వెబ్‌సైట్ రూపొందిస్తున్నామన్నారు. డీఎస్సీకే కాకుండా సివిల్స్ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. డిసెంబర్ నుంచి తొలుత 100 మందికి సివిల్స్ కోచింగ్ అందివ్వనున్నామన్నారు. ఇప్పటికే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించామన్నారు. భవిష్యత్తులో నోటిఫికేషన్లతో సంబంధం లేకుండా నిరుద్యోగులు అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా శిక్షణిస్తామన్నారు.

బిసి సంక్షేమ శాఖ సెక్రెటరీ పోలా భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 220 మంది చొప్పున

▶ 2లో

హాస్టల్ భవనం పైనుంచి దూకి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

మృతురాలు అనూష (ఫైల్)

వార్త మెయిన్ పేజీలో

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై

20న సామూహిక రాయబారం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ఎవి నాగేశ్వరరావు

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 20వ తేదీన సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయంకు సామూహిక రాయబారం నిర్వహించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.రాజశేఖర్, ఎవి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముజఫర్ అహ్మద్, గౌరవాధ్యక్షులు డి.సూరిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు రెండ్రోజుల పాటు గుంటూరు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విద్యుత్ రంగం సదస్సులో తీర్మానించారు. సదస్సులో నాయకులు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివిధ దశల్లో ఇచ్చిన వినతి పత్రాల ఆధారంగా 22 జరగనున్న హెచ్ఆర్ కమిటీ సమావేశంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం, నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు పాతవేతనం అమలు, ఇపిఎఫ్ ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగ భద్రత, పీస్‌రేట్ కార్మికులకు ఉద్యోగ భద్రత వంటి డిమాండ్స్‌పై కమిటీలో చర్చించి కార్మికులకు తగు న్యాయం చేయాలని కోరారు. ఆయా సమస్యలపై రాయబారంలో అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. సదస్సులో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, నాయకులు సిహెచ్ నాగబ్రహ్మాచారి, డి.వెంకటేశ్వరరావు, వీరాంజనేయులు, జిల్లా అధ్యక్షులు జి.పవన్, గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, కోశాధికారి కె.రాంబాబు పాల్గొన్నారు.

వృద్ధుడు సజీవ దహనం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అగ్ని ప్రమాదంలో వృద్ధుడు సజీవ దహనమైన ఘటన సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడులో శుక్రవారం రాత్రి జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గ్రామానికి చెందిన పుట్టి వెంకటేశ్వర్లు (80) ఇంటికి నిప్పంటుకుని ఇల్లంతా మంటలు వ్యాపించాయి. అయితే ఇంటి నుండి బయటకు రాలేని వెంకటేశ్వర్లు.. ఆ మంటల్లోనే సజీవ దహనమయ్యాడు. మృతుని భార్య భార్య శాంతమ్మ మూడేళ్ల కిందట మృతి చెందగా పెద్ద కుమారుడు సైతం మరణించగా వెంకటేశ్వర్లు ఒంటరిగానే జీవిస్తున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

కార్తీక స్నానానికి వెళ్లి భార్య మృతి

భర్త గల్లంతు - రెంటచింతల మండలం సత్రశాలలో ఘటన

వార్త మెయిన్ పేజీలో

మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చండి

- పల్నాడు కలెక్టర్‌కు అంగన్వాడీల యూనియన్ వినతి
- ఇతర దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి డిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంగన్వాడి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్-హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కోరింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబుకు నాయకులు శనివారం వినతిపత్రం విచ్చారు. యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెపి. మెటిల్డాదేవి, జి.మల్లీశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ మినీ వర్కర్లు విశేష సేవలు అందిస్తున్నారని చెప్పారు. అంగన్వాడి సెంటర్ నిర్వహణలో వర్కర్ పని, హెల్పర్ పని ఒకరే చేయడం వల్ల పని భారం పెరిగిందన్నారు. అత్యవసరమైన సందర్భంలోనూ సెలవులు ఇవ్వడం లేదని చెప్పారు. అర్హులైన మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ సరిగా అమలు కావడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గతంలో 42 రోజుల పాటు జరిగిన సమ్మె సందర్భంగా మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మారుస్తామని అంగీకరించారని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చేసిన సర్వే మేరకు మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలన్నారు. దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీల సమస్యలు నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాధవి, మినీ వర్కర్లు శివ చంద్రిక, బి.నాగేంద్రం, కె.మరియమ్మ పాల్గొన్నారు.

ఆర్టీసీలో సీనియర్ సిటిజన్లకు 25 శాతం రాయితీ

ప్రజాశక్తి - రెంటచింతల : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు 25 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి శనివారం తెలిపారు. 60 ఏళ్ల దాటిన వారు బస్సుల్లో ప్రయాణించే సమయంలో టికెట్ ధరల్లో 25 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. టిక్కెట్ కొనుగోలు సమయంలో ఆధార్ కార్డు, సీనియర్ సిటిజన్ ఐడి కార్డు,పాన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, రేషన్ కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించాల్సి ఉంటుందని చెప్పారు.

వీధి దీపాల మరమ్మతులపై పరిశీలన

ప్రజాశక్తి - వినుకొండ : పట్టణంలో వీధి దీపాల మరమ్మతులు పూర్తి చేయించిఅన్నీ వెలిగేలా చేపట్టిన చర్యల్లో భాగంగా వాటిని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ శనివారం రాత్రి తనిఖీ చేశారు. మరమ్మతులు, నిర్వహణను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలో మొత్తంగా 120 వాట్ల వీధి దీపాలు 5725 పనిచేస్తున్నాయని, అదనంగా 210 వాట ఐమాక్స్ సెంట్రల్ లైటింగ్ నాలుగు ప్రధాన కూడళ్లలో... రంగనాయక స్వామి ఆలయం, శివయ్య స్తూపం, బస్టాండ్, రైల్వే స్టేషన్ వెళ్లే దారిలో స్తూపం వద్ద ఏర్పాటు చేశామన్నారు.

ఆర్‌విఆర్‌లో ఘనంగా రూపజ్ఞ ఛాలెంజ్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : విద్యార్థులు వినూత్న ఆలోచనలతో రూపొందించిన నూతన ఆవిష్కరణలు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా ఉండటం అభినందనీయమని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. శనివారం ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో 'రూపజ్ఞా - 2024' నేషనల్ లెవెల్ ప్రొటోటైప్ ఛాలెంజ్ పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. స్మార్ట్ ఎడ్యుకేషన్ అండ్ స్మార్ట్ ఆటోమెషిన్, క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీ, మెడ్‌టెక్ / బయో టెక్ / హెల్త్‌టెక్, అగ్రిటెక్ / ఫుడ్ అండ్ రూరల్ డెవలప్మెంట్, ఇన్నోవేటివ్ సొల్యూషన్స్, యూసింగ్ వెబ్ / మొబైల్ అప్లికేషన్స్ ఫర్ సోషల్ ప్రాబ్లమ్స్ అనే అంశాలపై జరిగిన జాతీయ స్థాయి పోటీలలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాశాలల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా తమ జట్లను, వారి నూతన ఆవిష్కరణల నమూనాల వివరాలను, వాటి పనితీరులను నమోదు చేసుకోగా వాటిని రెండు విడతలుగా పరీక్షలు జరిపి ఫైనల్స్‌కు 20 జట్లను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన రెండు జట్ల విద్యార్థులు ప్రథమ స్థానాలలో నిలిచి, రూ.10వేలు నగదు బహుమతి, మెమొంటోలు, సర్టిఫికెట్లు పొందారు. అలాగే ఆర్‌విఆర్ జట్టు, హైదరాబాద్ జెఎన్‌టియు జట్లు ద్వితీయ స్థానంలో, చెన్నై, పనిమానార్ కాలేజి జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ విద్యార్థులకు ఉద్యోగాలు

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కోర్ కంపెనీ 'సూర్యాటెక్ సొల్యూషన్స్' నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో తమ కళాశాల ఈసిఈ, ఈఈఈ విద్యార్థులకు రూ.4లక్షల వేతన ప్యాకేజితో ఉద్యోగాలు లభించడం ఆనందదాయకమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని అన్నారు. శుక్రవారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల సిబ్బంది అభినందించారు. తమ కళాశాల విద్యార్థులకు కమ్యూనికేషన్స్ రంగంలో తగిన శిక్షణ, పరిశోధనల వైపు ప్రోత్సహిస్తు న్నందున కంపెనీలు విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించటానికి ముందుకు వస్తున్నాయని చెప్పారు. కళాశాల సెక్రటరీ ఆర్.గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు అభినందించారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులు, గ్రంథాలయ పితామహులు అయినటువంటి అయ్యంకి వెంకటరమణయ్య, యస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్ర పటాలకు రిటైర్డ్ లైబ్రేరియన్ పి.విజయశ్రీ, చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ కె.సుచరిత, కమర్షియల్ ట్యాక్స్ రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖరరావు, ఇంగ్లీషు ఉపాధ్యాయులు అమీనా, జిల్లా గ్రందాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వివిధ స్కూల్స్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.6,7 తరగతుల విద్యార్థులకు గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు, 8,9,10 వారికి డిజిటల్ గ్రంథాలయాలు, కళాశాల వారికి భారతదేశంలో ప్రజాస్వామ్యం విజయమంతమా అనే అంశాలపై వక్తృత్వ పోటీలు నిర్వహించగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సనిశెట్టి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జానపద నృత్య పోటీలు నిర్వహించారు. ఉపగ్రంథపాలకురాలు కె.ఝాన్సీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ యం.సీతారామయ్య, లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, యన్.నాగిరెడ్డి, ఐ.వి.దుర్గారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాల గ్రంథాలయంలో అరుదైన పుస్తకాలు ప్రదర్శన, మహాత్మాగాంధీ జీవిత చరిత్రపై ఫొటో ప్రదర్శన, 111 మంది తెలుగు సాహితీమూర్తులు ముఖ చిత్రాలు జీవిత విశేషాలు వారి రచనలకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, కళాశాల సెక్రటరీ- కరస్పాండెంట్, నరసరావుపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్త ప్రారంభించారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్ సుధీర్ అధ్యక్షత వహించగా విజయకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి గ్రంథాలయాలు ఒక వేదికగా పనిచేశాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయ ఉద్యమ వ్యాప్తికి అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, చిలకమర్తి లక్ష్మీనరసింహారావు, వావిలాల గోపాలకృష్ణయ్య విశేష కృషి చేశారని కొనియాడారు. సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయంలో 70 వేలకు పైగా పుస్తకాలు కలిగి, యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ గ్రంథాలయంగా అవార్డు పొందిందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాన్ని సందర్శించి పోటీ పరీక్షల్లో విజేతలుగా కావాలని ఆకాంక్షించారు. పుస్తక పఠనంలో మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో గ్రంథాలయాలపై క్విజ్ పోటీలను ఆన్లైన్ ద్వారా ఈ రోజు నుండి 5 రోజులపాటు నిర్వహిస్తామని ప్రకటించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పి.శ్రీనివాససాయి, లైబ్రరీ సైన్స్ లెక్చరర్ పి.రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు : స్వాతంత్ర పోరాటంలో చైతన్యానికి గ్రంథాలయాలు పునాదిగా నిలిచాయని ప్రజాకవి దర్శి శేషారావు అన్నారు. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. గ్రంథాలయాలు ఉద్యమాలకు ఊపిరిగా నిలిచాయన్నారు. పుస్తకం పఠనం ద్వారా మాత్రమే మేధో వికాసం కలుగుతుందని, సమస్యల పరిష్కారం పట్ల అవగాహన కలుగుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు న్యెమతుల్లా మాట్లాడుతూ పాఠశాలల్లో కూడా లైబ్రరీ ఉన్నాయని, విద్యార్థులు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయాధికారి వాణి మాట్లాడుతూ గ్రంథాలయంలో సభ్యత్వం పొందాలని, విజ్ఞానానికి వికాసానికి సంబంధించిన పుస్తకాలు, పోటీ పరీక్ష పుస్తకాలు, ఇతర పుస్తకాలు కూడా ఉన్నాయని చెప్పారు. అనంతరం విద్యార్థులకు ఇందిరాగాంధీ, సావిత్రిబాయి పూలేపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ : మాచర్ల శాఖ గ్రంథాలయంలో భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు, తొలి ప్రధాని, జవహర్‌లాల్ నెహ్రూ జీవిత చరిత్రపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన 5-7 తరగతులలకు చెందిన విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ పాత్ర, దేశ ప్రధానిగా ఆయన పాలనా విధానాలు, రచయితగా, పండితుడు, చరిత్రకారుడుగా ఆయన చూపిన ప్రతిభను చర్చించారు. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడని పేర్కొన్నారు. న్యాయనిర్ణేతలుగా ఎంబి శ్రీనివాసరావు, కె.ఆదినారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయులు పిచ్చమ్మ వ్యవహరించారు. గ్రంథాలయాధికారి కె.ఫణిభూషణ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.పుల్లారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి వీరాంజమ్మ పర్యవేక్షణలో గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకటప్పయ్య, ప్రముఖులు భీమేశ్వరప్రసాద్, కళాప్రపూర్ణ పాతూరి నాగభూషణం, లక్కరాజు లక్ష్మణరావు, డాక్టర్ యస్ఆర్ రంగనాధ్, మోవ్వా సుబ్బారావుల గురించి ప్రముఖులు మాట్లాడారు. విద్యార్థులు వివిధ పోటీలు నిర్వహించి బహుతులు అందజేశారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పద్మావతి, ఎంపిటిసి హుస్సేన్ బి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి: స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం విద్యార్థిని, విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి పట్టణంలో పాత బ్యాంక్ కాలనీలో డాక్టర్ ఆకురాతి కోదండరామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంచార గ్రంథాలయం ను ఏపీ మెడికల్ సర్వీసెస్ - ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమం అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య లు ప్రారంభించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : కుంచనపల్లి అరవింద హైస్కూల్ నందు శనివారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు క్విజ్, పుస్తక సమీక్ష మరియు బుక్ హంట్ పోటీలను ఉపాధ్యాయులు నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వలన మానసిక ప్రశాంతతో పాటు, జ్ఞానాన్ని సంపాదించుకోవడమే కాక సమాజ శ్రేయస్సుకు తోడ్పడవచ్చని అన్నారు. పాఠశాల లైబ్రేరియన్ రవికుమార్ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమ ఏర్పాటుకు కృషిచేసిన అయ్యంకి. వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు గురించి వివరించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : స్థానిక జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వాడకం-దుష్ఫలితాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జెడ్‌పి పాఠశాల ఉపాధ్యాయులు కె.రాంబాబు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాను చిన్నప్పుడు గ్రంథాలయానికి వెళ్లి చదువుకోవటం వల్లే ఈ స్థాయికి వచ్చినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు వైష్ణవి, సీత, గ్రంథాలయాధికారి ఎస్కే నాగూర్ భష పాల్గొన్నారు.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

5,720 మందికి శిక్షణిస్తామన్నారు. బీసీ స్టడీసర్కిల్స్ బలోపేతంలో భాగంగా రాష్ట్రంలోని నాలుగు జోన్లలో ఒక్కో స్టడీసర్కిల్‌ను పూర్తిస్థాయి మౌలిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లతో సంబంధం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పోటీ పరీక్షలకు ప్రతి మూడు నెలలకు ఒక బ్యాచ్ చొప్పున శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాష్ట్ర స్థాయిలో ప్రస్తుతం విజయవాడ గొల్లపూడిలో వంద మందికి సివిల్స్ పరీక్షలకు శిక్షణ ప్రారంభిస్తున్నామని, త్వరలోనే సీఆర్డీఏ పరిధిలో ఐదెకరాల స్థలంలో బీసి స్టడీ సర్కిల్ పూర్తి స్థాయి మౌలిక సౌకర్యాలతో ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేయనుండగా జిల్లాలో 1000 పోస్టుల వరకు భర్తీ చేయనున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 2018 నుంచి నిరుద్యోగ అభ్యర్థులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని, బిసి స్టడీ సర్కిల్స్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వటం అభినందనీయమని అన్నారు. వయోపరిమితి పెంచటానికి, తెలంగాణ తరహాలో జిల్లాకు ఒకేరోజు పరీక్ష నిర్వహించే అంశాన్ని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పరిశీలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. బీసీ స్టడీసర్కిల్‌లో మంచి ఫ్యాకల్టీతో శిక్షణ అందించాలన్నారు. జిల్లాలో 1995లో ప్రారంభించిన బీసీ స్టడీ సర్కిల్ అద్దె భవనంలోనే కొనసాగుతోందని, సొంత భవనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లలో ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఎన్నికలకు రెండు నెలల ముందు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు ప్రచురించిన విద్యా, మనో విజ్ఞాన శాస్త్రం పుస్తకాన్ని మంత్రి సవిత ఆవిష్కరించారు. బిసి సంక్షేమ శాఖ కమిషనర్ ఎ.మల్లిఖార్జున, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి, డిఆర్ఒ ఖాజావలి, బీసీ కార్పొరేషన్ జేయండీ ఎస్.తనూజారాణి, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి మయూరి పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి పెదకూరపాడు : మండల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపిపి బి.మీరయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో తహశీల్దార్ దానియేలు, ఎంపిడిఒ రామకృష్ణ, మాట్లాడుతూ అన్ని శాఖలు ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.సర్పంచి గుడిపూడి రాజు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దేవాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

ప్రజాశక్తి - వెల్దుర్తి : ఉప్పలపాడులోని శ్రీ గోపయ్య స్వామి లక్ష్మి తిరుపతమ్మ దేవస్థానాన్ని ఐటీసీ ఆధ్వర్యంలో వ్యర్థ రహిత దేవస్థానంగా ఎంపిక చేసినట్లు సిఓ మాడెబోయిన గురుప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన సమావేవంలో ఆయన మాట్లాడుతూ దేవస్థానం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం ఆలయ కమిటీ, భక్తులందరి బాధ్యతని చెప్పారు. తడి వ్యర్థాలను ఎరువుగా మార్చే పద్ధతుల గురించి వివరించారు. అనంతరం డస్ట్ బిన్స్‌ను ఆలయ పూజారి వీరమ్మ ఆంజనేయులుకు అందజేశారు. ఎం.శ్రీనివాసరావు, వి.సురేష్, దేవస్థానం కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు, పల్నాడు
3
ఆదివారం 17 నవంబర్ 2024

రేపు మద్యం షాపుల వస్తువులు వేలం

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడ ఎపిఎస్‌బిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం గుంటూరు నల్లపాడులోని ఐఎంఎఫ్ఎల్ డిపో సమీపంలోని గోడౌన్‌లో వివిధ ప్రభుత్వ మద్యం షాపులకు సంబంధించిన వస్తువులను ఈనెల 18న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నటు డిపో మేనేజర్ వై.శ్రీలత మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో 103 ఫ్రీజర్లు(ఒక్కొక్కటి రూ.22,680లు), 84 ఇన్వర్టర్ అండ్ బ్యాటరీలు (ఒక్కొక్కటి రూ.18,630లు), 96 క్యాష్ చేస్ట్‌లు (ఒక్కొక్కటి రూ.6120లు), 405 స్కానర్లు (ఒక్కొక్కటి రూ.3400లు), 122 క్యాష్ కౌంటింగ్ మెషిన్లు (ఒక్కొక్కటి రూ.810లు) వేలం వేస్తామన్నారు. ఆయా ధరలకు అదనంగా 18 శాతం ట్యాక్స్ కలుస్తుందని తెలిపారు.

వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

రేపటి నుండి జిఎంసి ప్రత్యేక కౌంటర్లు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని వీధి వ్యాపారులు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవటానికి సోమవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం, బృందావన్ గార్డెన్స్‌లోని సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్క తోపుడు బండి వీధి వ్యాపారి గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. డ్రైన్లపై ఆక్రమణల తొలగింపు చేసిన ప్రాంతాల్లో స్ట్రీట్ వెంటర్లకు గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. గుర్తింపు కార్డు కోసం అందరూ వ్యక్తిగత ఫోటో (వ్యాపారం చేస్తున్న పాస్‌పోర్ట్ ఫోటో), కుటుంబ సభ్యుల ఫోటో (14 సంవత్సరాలు మించిన వారు మాత్రమే), డిక్లరేషన్ పత్రం, నివాసపత్ర ఆధారం, గతంలో స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డు నకలు , గతంలో జిఎంసి జారీ చేసిన గుర్తింపు కార్డు నకలు, ఆధార్‌కార్డు, అర్జీదారుని ఫోన్‌నెంబర్, బ్యాంకు ఎకౌంటు నకలు తదితర గుర్తింపు పత్రాలతో ప్రత్యేక కౌంటర్ల వద్ద అర్జీలు అందించాలన్నారు. ఆయా ఆర్జీలను పరిశీలించి, శాశ్వత గుర్తింపు కార్డులను వీలైనంత త్వరలో మంజూరు చేస్తామన్నారు. వీటి ఆధారంతో జోన్ల కేటాయింపు చేస్తామన్నారు. నగర పాలక సంస్థ స్ట్రీట్ వెండింగ్ జోన్లు డిసెంబర్ 10 నాటికి ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధాన రోడ్లు, డ్రైన్లను ఆక్రమించకుండా డ్రైన్ వెనుకవైపు వ్యాపారాలు చేసుకొని నగర పాలక సంస్థకు సహకరించాలన్నారు. జోన్లు ఏర్పాటైన తర్వాత పూర్తిస్తాయిలో కేటాయించిన రెడ్, గ్రీన్, అంబర్ జోన్లకు తరలి వెళ్లేందుకు సిద్దంగా ఉండాలన్నారు. నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తే నేరుగా తమను సంప్రదించాలన్నారు. కొంతమంది దళారుల ముసుగులో ప్రజాప్రతినిధుల పేర్లను వినియోగిస్తూ నగర పాలక సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని, వీధి వ్యాపారులను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఇప్పటికే పిర్యాదులు అందాయని, బాధ్యులైన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE SENIOR DIVISION, NARASARAOPET
I.P. 42/2024

Between :
Kunchapu Adisesh Babu ... Petitioner
Vs
Vuyyala Srinivasa Rao @ Srinu and 31 others ...Respondents
To,
1. Uyyala Srinivasa Rao @ Srinu S/o., Achiyya, R/o Door No.1-37-2, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
2. 2. Tanneru Ankamma S/o., Kottaiah, R/o Door No.1-21, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
3. Tanneru Raju S/o., Pothu Raju, R/o Door No. 1-37/7, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
4. Tanneru Poturaju S/o., Kotayya, R/o Door No.1-23, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
5. Tanneru Sambasivarao S/o., China Ramulu, R/o Door No.1-36, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
6. Tanneru Nagamani W/o., Babu, R/o Door No.1-36, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
7. Battula China Vemulamma W/o., Suresh, R/o Door No.1-31, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
8. Gantupalli Suresh -S/o., Chinna Mastan, R/o Door No.2-107, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
9. Vazerla Ramaiah -S/o., Yelamanda, R/o Door No.2-49/1, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
10. Bhale Venkateswara Rao - S/o., Chenchulu, R/o Door No.3-30, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu Dist
11. Thota Nageswaramma -W/o., Venkata Subbaiah, R/o Door No.4-23, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu Dist
12. Vejarala Venkata Rao -S/o., Ramulu, R/o Door No.4-6, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
13.Vejarla Siva Koteswaramma W/o., Veeranjaneyulu, R/o Dr. No.3-51, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu Dist
14. Gorantla Srinivasa Rao @ Srinu -Slo., Venkata Rao, R/o Door No.2-63/1, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
15. Chiraboyina Raghavulu -S/o., Vegayya, R/o Door No.1-68, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
16. Guntu Ramayya - S/o. Chinna Venkateswarlu, R/o Door No.1-86, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu Dist.
17. Bollu Koteswa Rao - S/o., Pedda Venkateswarlu, R/o Door No.1-97, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu Dist.
18. Konduru Punna Rao S/o., Nagesu, R/o Door No.4-114/6, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
19. Bandari Ramesh S/o., Veeriah, R/o Door No.4-67, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
20. Bandari Prasad S/o.,- Veeraiah,R/o Door No.4-67, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
21. Evuri Yesudasu S/o., Ramayya, R/o Door No.4-357, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
22. Thangirala Roshiah S/o., Venkateswami, R/o Door No.4-96, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
23. Thangirala Venkatesh S/o., Lingaiah,R/o Door No.4-126/1, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
24. Velpali Roshiah S/o., Subbaiah, R/o Door No.4-132, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
25. Gopadesi Gapi S/o., Sivayya, R/o Door No. 1-32, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
26. Kothapalli Bhucharao S/o., Venkateshwarlu, R/o Door No.1-121, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
27. Velpala Visweswarao S/o., Thirupala, R/o Door No.4-38, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
28. Kommisetty Lakshaiah S/o Sambhaiah, R/o Door No.4-25-2, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
29.Yampaarala Annamaiah S/o., Balakotaiah, R/o Door No.61-33-6, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
30. Shaik Jhani Basha S/O., Albakshu, R/o Door No. 1-74-1, Yadavalli Village, Chilakaluripet Mandal, Palnadu District.
31.Yekambarapu Padma Leela W/o. Siva Kumar, Purushotta pattanam, Chilakaluripet Town-, Palnadu District,
32. Battula Ajay S/o. Sivaiah, R/o near D. No. 185, Babugari thota, chilakaluripet-522 616.

పై నెంబరు ఇన్‌సాల్వెన్సీ పిటీషన్‌ను పిటీషనరు దాఖలు చేసుకున్నారు. పైన తెలిపిన ప్రతివాదులకు కాకుండా ఇంకను ఎవరికైనా పిటీషనర్ బాకీలు వున్నచో శ్రీ కోర్టువారి ఎదుట ది. 29-11-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై తెలియపరచు కొనగలరు.

(కోర్టువారి అనుమతితో)

వాయిదా : 29-11-2024

E.Brahmanandam,
Advocate, Chilakaluripet.
M.Harish Kumar
Advocate, Narasaraopet

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE, (SENIOR DIVISON), NARASARAOPET
I.P. NO. 46/2024

Between
Shaik Mukthum .... Petitioner
Vs
Malempati Subba Rao and another ... Respondents
To,
R1) Malempati Subba Rao,
S/o Satyanarayana, R/o Kavuru Village, Chilakaluripet Mandal, Palnadu District.
R2) Nunna Suresh Babu S/o Venkata Subba Rao R/o D.no. 37-151/1, Purushotta patnam, Chilakaluripet, Palnadu District.

పై నెంబరు ఇన్‌సాల్వెన్సీ పిటీషన్‌ను పిటీషనరు దాఖలు చేసుకున్నారు. పైన తెలిపిన ప్రతివాదులకు కాకుండా ఇంకను ఎవరికైనా పిటీషనర్ బాకీలు వున్నచో శ్రీ కోర్టువారి ఎదుట ది. 13-12-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై తెలియపరచు కొనగలరు.

(కోర్టువారి అనుమతితో)

వాయిదా : 13-12-2024

ఇట్లు
డి.వి.నాగరాజు,
అడ్వకేట్, చిలకలూరిపేట.
ఎం.హరీష్‌కుమార్
అడ్వకేట్, నరసరావుపేట.

పబ్లిక్ నోటీస్

గుంటూరు నగరంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ RACPC వారి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వారి సూచన మేరకు ఈ ప్రకటన జారీ చేయబడ్డది. గుంటూరు అమరావతి రోడ్డు భారతపేటలోని గోపాలకృష్ణయ్య కాలనీలోని అమర్తలూరి సతీష్ కుమార్ గారి భార్య శ్రీమతి. గడ్డం రాణి శాంతి లత గారు మా క్లయింట్ నుండి షెడ్యూల్ అస్తిపై ఋణం 2016లో పొందివున్నారు. ఆ సమయంలో వారి తండ్రి గారయిన గడ్డం నరసయ్య గారి కుమారుడు తిరుమల దాసు గారి పేరిటకు షెడ్యూల్ ఆస్తికి సంబంధించిన గుంటూరు SRO లో 5633/1968గా రిజిస్టర్ కాబడిన లింకు దస్తావేజు వారి గృహం నుండి శంకర్ విలాస్ సెంటర్‌కు వెళుచున్న మార్గ మధ్యంలో పోయిందని తెలిపి ఋణం పొందిఉన్నారు. పోగొట్టుకున్న సేల్ డీడ్ సంబంధించి ఆమె ఇప్పుడు పోలీసులకు ఒక నివేదికను దాఖలు చేయగా విచారణ పెండింగ్‌లో ఉంది. మరల ఇప్పుడు షెడ్యూల్ ఆస్తిపై అదనపు ఋణం కోరుతున్నారు. కావున షెడ్యూల్ ఆస్తిపై యెవ్వరికైనా హక్కులు ఉన్న యెడల ఈ ప్రకటన నుండి 7 రోజుల లోగా వారి అభ్యతరంములు గారి ఆక్షేపణలు గాని ఈ క్రింది వారికి గాని భారతీయ స్టేట్ బ్యాంక్ గారి తెలుపు కోవాల్సినది. గడువులోపల అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని రాని యెడల మా క్లయింట్ వారికి షెడ్యూల్ ఆస్తిపై అదనపు ఋణం మంజూరు చేసెదరు. షెడ్యూల్ : గుంటూరు డి, గుంటూరు సబ్ డి గుంటూరు, అమరావతి రోడ్ భారత్‌పేట్, గోపాలకృష్ణయ్య కాలనీ గుంటూరు డి.నెం.187 రీసర్వే దాఖలా గుంటూరు డి. నెం.187-1సి లోని ప్లాట్ నెం.8 డోర్ నెం.: 7-17-497 గల 240 చ.గ. స్థలములోని RCC డాబా ఇంటికి హద్దులు : తూర్పు: డాక్టర్ సాగర్ గారి ఆస్తి హద్దు - 60'0", దక్షిణం: సుబ్బాఆరావు గారి ఆస్తిహద్దు -36'0", పడమర : మల్లేశ్వరి గారి ఆస్తి హద్దు - 60'0", ఉత్తరం : మునిసిపల్ రోడ్డ్ - 36'0", ఈ హద్దుల మధ్య చ.గ. 240లేక చ.మీ 207.67 స్థలములో RCC డాబా

D.V. Sai Nath Advocate
Maruthi Kripa, 5th Lane, Arundelpet, Guntur-2.
Cell : 9440181424

ఇనుప సెంట్రింగ్ చోరీ

ప్రజాశక్తి-ఈపూరు : గృహాలకు వినియోగించే ఇనుప సెంట్రింగ్‌ను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. ఈపూరు గ్రామానికి చెందిన మద్దం లక్ష్మయ్య ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో గృహ నిర్మాణం చేపడుతున్నాడు. నిర్మాణ పనుల్లో భాగంగా ఐరన్ సెంట్రింగ్‌ను ఏర్పాటు చేసేందుకు ఒకరోజు ముందుగా పని ప్రదేశంలో నిల్వ ఉంచారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి రెండు యూనిట్లు సామర్థ్యం కలిగిన ఐరన్ సెంట్రింగ్ చోరీ చేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. చోరీ ప్రదేశం పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ దొంగలు చోరీ చేసి చేశారు.

IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE: M.M.DISTRICT AT :: MEDCHAL
O.S.No. 5 OF 2024

Between:
Smt. Madhuri Dilip Shahu,
Rep. by her GPA Holder Sri. Subham Sahoo ...**Plaintiff**
And
Vijay Kumar & others ...**Defendants**

To,
152. Somepalli Srinivasa Rao, S/o. S. Narasimha Rao, R/o. H.No. 1-173, Karumanchi, Guntur District - 522 646.
159. Venkata Subbarao Unnam, S/o. Venkata Swamy, R/o. Mupparajuvari palem, Nuzendla, Guntur District, A.P.
Defendants 152 & 159.

Please take Notice that my Client Smt. Madhuri Dilip Shahu, W/o. Late. Papalal Sahu @ Devi Singh, Rep. by her GPA Holder Sri. Subham Sahoo has filed the above suit against Vijay Kumar & 175 other Defendants including both of you on file of the Hon'ble II Additional District Judge, M.M.District, at Medchal vide O.S.No. 5/2024 seeking Partition and separate possession of her half share in respect of the Suit Schedule Property i.e, land admeasuring Ac. 5-35 Guntas or 28,435 Sq. yards in Survey Nos. 206, 207, 208, situated at Mallampet village, the then Quthbulapur Mandal, R.R.District, now comes under Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District which is bounded by North: Dry lands in Survey No. 211, 212, 205, 200, South: Neighbors land, East: Dry lands in Survey No. 198 and East: Dry lands in Survey No.209 along with an Interim Application vide I.A.No.106/2024 filed under Order 39 Rule 1 & 2 R/w Section 151 of CPC seeking grant of Ad- Interim Injunction restraining the Defendants from selling or transferring the Suit Schedule Property to third parties pending disposal of the above suit and the same is posted to 26-11-2024 for your appearance. Inspite of this notice if all of you fail to attend before the above mentioned court on 26-11-2024 at 10.30 A.M. all of you will be set ex-party and the Hon'ble Court will be pleased to pass appropriate orders as per the material available on record.

//BY ORDER OF THE COURT//
D. RAJA AMARESH
Advocate
 # Mulgi No. 14, Maheshwari Chambers, Somajiguda, Hyderabad Cell: 9346921735

మత్తు మందు ప్యాకెట్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మత్తు మందు విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నిషేధిత ఎండిఎం ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకున్నట్టు గుంటూరు తూర్పు డిఎస్‌పి అబ్దుల్ అజీజ్ తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి చిన్న పొట్లాలుగా మార్చి వ్యాపారం చేస్తున్న నేపథ్యంలో కొంత మంది యువకులు బెంగుళూరు నుంచి తీసుకువచ్చిన మెత్ ప్యాకెట్‌లను పంచుకుంటుండగా దాడి చేసి పట్టుకున్నట్టు ఆయన వెల్లడించారు. 15 గ్రాములు మత్తు మందు ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వీటిని వినియోగించే పరికరాలను కూడా పట్టుకుని ఇందుకు సంబంధించి పిడుగురాళ్లకు చెందిన షేక్ గౌస్ భాష, గుంటూరు నెహ్రూనగర్‌కు చెందిన పఠాన్ మున్నా, గుంటూరు అరంధతి నగర్‌కు చెందిన ముక్కంటి రామును అరెస్టు చేశామన్నారు. లాలాపేట సిఐ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతోంది.

అక్రమ కేసులతో వేధింపులు తగవు

వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తమ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలను చేస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు ఆరోపించారు. గుంటూరు రాజేంద్రనగర్ లోనిపార్టీ కార్యాలయంలో పొన్నూరు నియోకవర్గం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుండి పార్టీ కమిటీలను అతి త్వరలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన సమన్వయకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి జిల్లా మండల గ్రామస్థాయి వరకు కమిటీలను పూర్తి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాలనపై దష్టి పెట్టకుండా కేవలం వైసిపి కార్యకర్తలను నాయకులను వేధిస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. గడిచిన నాలుగు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ వ్యతిరేకత వచ్చిందన్నారు. పార్టీకి కార్యకర్తలు ద్వితీయ శ్రేణి నాయకులే ముఖ్యమని, కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా తను ఎప్పుడు అందుబాటులో ఉంటానని చెప్పారు. గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమిని కల కారణాలను గుర్తించి వాటిని సరిదిద్దుతూ పార్టీని పటిష్టంగా ముందుకు తీసుకెళ్లే విధంగా తాము కృషి చేస్తామని చెప్పారు. గ్రామస్థాయి నాయకత్వాన్ని పార్టీ గుర్తించి వారిని గౌరవం పరిచే విధంగా కార్యాచరణను సిద్ధం చేస్తామని , గ్రామంలో కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా సమిష్టిగా అందరూ కలిసి ఎదుర్కొనే విధంగా గ్రామస్థాయి నాయకత్వాన్ని నిర్మిస్తామని చెప్పారు. పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళి కృష్ణ మాట్లాడుతూ పార్టీకి బలం కార్యకర్తలని చెప్పారు. గుంటూరు మాజీ మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజు నారాయణ మరియు పొన్నూరు నియోజకవర్గ మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినులు

సెయింట్ ఆన్స్‌లో మిక్స్ అండ్ మింగిల్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు : గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో శనివారం ఎంబిఎ, ఎంసిఎ విద్యార్థినులు మిక్స్ అండ్ మింగిల్ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ టి.సంధ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. విద్యా కోర్సుల ఉపయోగాలు, వృత్తిపరమైన నైతిక విలువలు తెలియజేశారు. జీవన మెళకువలు, సామాజిక, విద్య, కర్తవ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. అనంతరం విద్యార్థినులు ఆటలు, పాటలు, డ్యాన్స్‌లతో సందడి చేశారు.కార్యక్రమంలో ఎంబిఎ, ఎంసిఎ విభాగాధిపతులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్.షారూన్ రోజ్, జి.రాధిక, యం.ఉష పాల్గొన్నారు.

మరింత బలోపేతంగా సహకార సంఘాలు

ప్రజాశక్తి - నకరికల్లు

అఖిలభారత 71వ సహకార వారోత్సవాల్లో భాగంగా నకరికల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద జెండాను సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి స్వర్ణ చిన్న రామిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం రానున్న రోజుల్లో మరింత బలోపేతమై ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. పల్నాడు జిల్లాలో సహకార సంఘాలకు పెట్రోల్ బంకులు, కోల్డ్ స్టోరేజీలు, మల్టీ ఫెసిలిటీ సెంటర్స్ కేటాయించబడి వ్యాపారం నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులు సకాలంలో బకాయిలు చెల్లిస్తే సంఘం మరింత ఆర్థికంగా మెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ ప్రసాద్, నకరికల్లు వ్యవసాయ సంఘం పర్సన్ ఇన్‌ఛార్జి మహేష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై వీఆర్ఏల వినతి

ప్రజాశక్తి- మాచర్ల : గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు ఎం.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంకొరకు మంగళగిరి సిసిఎల్ఏ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో తాము హాజరవుతున్నట్లు నోటీసును శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి అందించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కేల్ అములు చేయాలని, నిబంధలకు విరుద్ధంగా వీఆర్ఏలపై మోపిన నైట్ వాచ్‌మెన్, ఇసుక డ్యూటీలను రద్దు చేయాలని కోరారు. వీఆర్వో, అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్, డ్రైవర్లు తదితర ఖాళీ పోస్టులలో అర్హులైన వీఆర్ఏలతో భర్తీ చేయాలన్నారు. నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఆలేటి కోటయ్య, షేక్ ఖాదరవలి, షేక్ ఖాశింసైదా, ఎం.అచ్చయ్య పాల్గొన్నారు.

19న ఎస్‌కెబిఆర్ కాలేజీలో జాబ్‌మేళా

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ : డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ అధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజిరావు శనివారం తెలిపారు. పట్టణంలో శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని, మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని కోరారు. వివిధ కంపెనీలు చేపట్ట ఎంపికల్లో ఉద్యోగం సాధించిన వారికి విద్యార్హతను బట్టి రూ.12 వేల నుండి రూ.35 వేల వరకూ జీతం వస్తుందన్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, పి.జి చదివిన, 35 ఏళ్లలోపు నిరుద్యోగ యువతి యువకులు అర్హులని తెలిపారు. బయోడేటా, అర్హత ధ్రువపత్రాలు, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని చెప్పారు. ఇతర వివరాల కోసం ఆర్.కిరణ్ నాయక్ 7842747682, పి.శ్రీకాంత్ 9492158153 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఇళ్ల నిర్మాణాన్ని విస్మరించిన గత ప్రభుత్వం

అసెంబ్లీ చర్చలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంతిళ్లు ఇవ్వాలన్న గత టిడిపి ప్రభుత్వం సంకల్పాన్ని జగన్‌మోహన్‌రెడ్డి నాశనం చేశారని, ప్రజల్ని మోసం చేశారని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు విమర్శించారు. గృహ నిర్మాణంపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చలో భాగంగా శనివారం ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్య 7లక్షల టిడ్కో ఇళ్లను మంజూరవగా మొదటిదశలో 4 లక్షల 50 వేల ఇళ్లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామని, వాటిల్లో 2019 నాటికి 3 లక్షల 13 వేల 832 ఇళు 90 శాతం పూర్తి చేశామని అన్నారు. వీటిని జగన్ ప్రభుత్వం పూర్తి చేయకుండా, పేదలకు ఇవ్వకుండా నాశనం చేసిందన్నారు. ఒక్క రూపాయికే ఇళ్లు ఇస్తామనే హామీని విస్మరించారన్నారు. ఏడాదికి 5 లక్షల ఇళు చొప్పున 25 లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వంలో 90 శాతం పూర్తయిన ఇళ్లను కూడా పట్టించుకోలేదన్నారు. చివరకు 50 శాతం, లక్షా 67 వేలు మాత్రమే పూర్తి చేశారన్నారు. ఇళ్లు పూర్తి కాకపోగా నెలనెలా డబ్బులు కట్టాలని బ్యాంకుల నుంచి నోటీసులు వచ్చి లబ్ధిదారులు నష్టపోయారన్నారు. టిడ్కో ఇళ్ల కోసం రూ.17 కోట్లు వడ్డీ కింద చెల్లించాల్సి వచ్చిందన్నారు, పేదలు కట్టిన డిపాజిట్లు కూడా తిరిగి చెల్లించలేదన్నారు. వినుకొండలో 4 వేల 96 టిడ్కో ఇళ్లొస్తే నాడు 1200 ఇళ్లు చకచకా 80 శాతం పూర్తి చేశామని, వైసిపి పాలనలో వాటిని పూర్తి చేయలేదని తెలిపారు. జగనన్న కాలనీలను ఊదరగొట్టి అవీ పూర్తి చేయలేదన్నారు. రానున్న ఏడాది, రెండేళ్లలో ప్రణాళిక ప్రకారం టిడ్కో ఇళ్లు పూర్తి చేసి పేదలకివ్వాలని మంత్రి నారాయణను కోరారు.

వరికపూడిసెలకు నిధులివ్వకపోవడం దారుణం : సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ

వరికపూడిసెల ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమని సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంత్‌రెడ్డి అన్నారు. స్థానిక పుతుంబాక భవన్‌లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 70 ఏళ్ల నుండి ప్రాజెక్టు కోసం అన్ని రాజకీయ పార్టీలు, వరికపూడిశల ప్రాజెక్టు కమిటీ, ప్రజా సంఘాలు పోరాడుతూనే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో అటవీ శాఖ, పర్యావరణ, వన్యప్రాణ రక్షణ కమిటీ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు వచ్చాయని, జలవనుల శాఖ వారికి రూ.18 కోట్ల కేటాయిస్తే అటవీ భూముల్లో పనులు చేసుకునేందుకు అనుమతులు లభిస్తాయని చెప్పారు. అయితే గత ప్రభుత్వం ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఐదు నెలలు గడుస్తున్నా రూ.18 కోట్ల కేటాయించడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వమైన బడ్జెట్లో కేటాయించాల్సిన రూ.3,500 కోట్లలో రూ.1000 కోట్లు కేటాయించి వరికపూడిశల ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తారేమో అని చూస్తే అదీ జరగలేదన్నారు. వినుకొండ ప్రస్తుతం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రభుత్వ చీఫ్‌విప్ హోదాలోనైనా వరికపూడిశల ప్రాజెక్టు గురించి మాట్లాడకపోవడం విడ్డురంగా ఉన్నారు. ఇకనైనా దీనిపై దృష్టి సారించి మాచర్ల, వినుకొండ, గురజాల, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని మండలాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు వసతి కల్పించాలని కోరారు.

సౌర విద్యుత్ పథకం పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యుత్ శాఖ డీఈఈ, ఏఈ

250 సోలార్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటు లక్ష్యం : డిఇఇ

ప్రజాశక్తి-ఈపూరు : పీఎం సూర్యఘర్ ముఫ్ట్ బిజ్లీ పథకంలో భాగంగా సౌర విద్యుత్తు పథకం కోసం దరఖాస్తు చేసే వినియోగదారులకు ప్రభుత్వం కిలోవాట్ల ఆధారంగా రాయితీని అందిస్తుందని డిఈఈ బి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన ఈపూరు విద్యుత్తు కేంద్రం వద్ద సౌర విద్యుత్ పథకం పోస్టర్‌ను ఆయన శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. సోలార్ విద్యుత్తు వినియోగంపై విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా లబ్ధిదారులకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలను వివరించాలన్నారు. ఒక కిలోవాట్ విద్యుత్తు వినియోగించే వారికి రూ .30 వేలు, రెండు కిలో వాట్ విద్యుత్ వినియోగించే వారికి రూ.60 వేలు, మూడు కిలోల వాట్ విద్యుత్ వినియోగించే వారికి రూ.78 వేలు రాయితీ లభిస్తుందన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.20 వేలు చెల్లిస్తే బ్యాంకు రుణ సదుపాయం కల్పించి వెంటనే సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేస్తారన్నారు. ఏఈ ఎస్.గాంధీబాబు మాట్లాడుతూ మార్చి నాటికి 250 సోలార్ విద్యుత్‌ల ఏర్పాటే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ బి.రవికుమార్, లైన్‌మెన్‌లు, సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లు, సోలార్ కంపెనీ ప్రతినిధి పవన్ పాల్గొన్నారు.

చేనేతలకు కూటమి మొండిచేయి

చేనేత కార్మిక సంఘం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

చేనేత కార్మికులను ఆదుకుంటానని హామీనిచ్చిన కూటమి ప్రభుత్వం తన తొలి బడ్జెట్‌లోనే చేనేత కార్మికులకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా మొండి చేయి చూపిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా శివదుర్గారావు, పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మం విమర్శించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. ఎన్‌సిడిసికి రూ.50 కోట్లు, ఎన్సీడీసీ ఆప్కో సహాయం కోసం రూ.24 కోట్లు, ఎన్ఐఎఫ్‌టి కోసం రూ.5 కోట్లు, వెంకటగిరి ఐఐ హెచ్‌టి కోసం రూ.2 కోట్లు, యూనిట్ మాల్ కోసం రూ.86 కోట్లు, థ్రిఫ్ట్ ఫండు కోసం రూ.5 కోట్లు కేటాయించిందన్నారు. వీటిల్లో థ్రిఫ్ట్ ఫండు మినహా చేనేతకు ఉపయోగపడేవి ఏమీ లేవన్నారు. చేనేత సహకార సంఘాలకు ఇవ్వాల్సిన బకాయిలు రూ.98 కోట్లు ఇవ్వకపోవడంతో సహకార సంఘాల దివాళా తీసే స్థితికి దిగజారాయని అన్నారు. సహకార సంఘాలు చేనేత కార్మికులకు పని చూపించలేకపోవడంతో వారు ఆకలి చావులు, ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలను, యారన్ సబ్సిడీ, రిబేటు, పావలా వడ్డీ వెంటనే చెల్లించాలని, వాటిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పథకాలను అమలు చేయబోమని హామీనిచ్చి ఇప్పుడు నేతన్న నేస్తం పథకాన్ని విస్మరించారని పేర్కొన్నారు. గతంలో చేనేత మంత్రి సవితను కలిసినప్పుడు నేతన్న నేస్తం స్కీమును అమలుపై కోరగా ఆ డబ్బులతో చేనేత కార్మికులు మందు తాగటానికే ఉపయోగిస్తారంటూ అనుచితంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. నేతన్న నేస్తం పథకాన్ని సహకార సంఘాల్లో పనిచేస్తున్న వారికి, మగ్గం షెడ్లలో నేత నేస్తున్న వారికి అమలు చేయాలనే ఆందోళనల్లో టిడిపి కూడా పాల్గొని మద్దతిచ్చిందని గుర్తు చేశారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు వాగ్దానాన్నీ విస్మరించారన్నారు. ఈ ప్రభుత్వ తీరు ఇంతే కొనసాగితే జగన్‌కు పట్టిన గతే పట్టడం ఖాయమన్నారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే లోగా చేనేతకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నిర్మలలో ఉత్సాహంగా సాహిత్య, లలిత కళల మహోత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడంతోపాటు సృజనాత్మకమైన ఆలోచనలతో ముందుకు సాగాలని హైదారాబాద్ నుండి అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ పోతిరెడ్డి ఆల్ఫోన్సా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమీల రాణి సూచించారు. ఆత్మకూరు నిర్మల హైస్కూల్‌లో 14వ సాహిత్య, లలిత కళల మహోత్సవాలు శనివారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆల్ఫోన్సా, ప్రమీలరాణి మాట్లాడుతూ సృజనాత్మక ఆవిష్కరణలకు ఇటువంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఈ మహోత్సవాల

విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు

సందర్భంగా నిర్వహిస్తున్న పోటీల్లో ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక నుండి 28 పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తెలుగు, హిందీ, ఇంగ్లీషు మూడుభాషలలో ఇచ్చిన అంశాన్ని విని రాయడం, ఉపన్యాసం చెప్పడం, క్విజ్, మరియు అక్షరాలతో పదాల సమీకరణ పోటీలలో ఉత్సాహంతో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులతోపాటు వస్తున్న హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు నిర్మలా పాఠశాల యాజమాన్యం అన్ని వసతులతో కూడిన బస ఏర్పాటు చేసింది. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జాన్‌పాల్, ప్రిన్సిపాల్ సిస్టర్ జ్ఞాన సౌందరి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో జనరల్ కౌన్సిలర్ ఫర్ ఎడ్యుకేషన్ నుండి సుజాత తుమ్మా, ప్రొవెన్షియల్ సుపీరియర్ ఇమాక్యులేట్ మేరీ ప్రావెన్స్ నుండి డాక్టర్ సౌరీలు ఉడుముల హాజరయ్యారు. పోటీల్లో విజేతల పేర్లను సిస్టర్. శౌరీలు, సిస్టర్ శాంత మేరి నిర్మల, ప్రిన్సిపాల్ సిస్టర్ జ్ఞాన సౌందరి సమక్షంలో ప్రకటించారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
ఆదివారం 17 నవంబర్ 2024

పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్ వెంటనే పూర్తి చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్

దుగ్గిరాల, ఫిరంగిపురం మండల మహాసభల్లో పలు తీర్మానాలు ఆమోదం

ప్రజాశక్తి - దుగ్గిరాల

మంగళగిరి, దుగ్గిరాల మండలాల్లోని 25వేల ఎకరాలకు సాగునీరు అందించే పెదవడ్ల పూడి హైలెవల్ ఛానల్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. శని వారం దుగ్గిరాల మండలంలోని మంచికలపూడిలో వల్లభనేని సాంబశివరావు ప్రాంగణంలో సిపిఎం దుగ్గిరాల మండల 6వ మహాసభను నిర్వహించారు. ముందగా జెండా ఆవిష్కరణ, అమరవీరులకు నివాళులర్పించారు. మహాసభలో పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్‌ను పూర్తి చేయాలని, మండలంలో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని, కౌలు రైతుల చట్టంలో మార్పు చేసి గుర్తింపు కార్డులను ఇవ్వాలని, దళితులకు అన్ని గ్రామాలకు స్మశాన స్థలాలను కేటాయించాలని ఆక్రమణకు గురైన స్థలాలను సర్వే చేసి విడిపించాలని, ఉపాధి పనులను అన్ని గ్రామాల్లో అడిగిన వారందరికీ ఇవ్వాలని, కరెంటు సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని తీర్మానం చేశారు. ఎం నరసింహరావు అధ్యక్షతన సభలో పాశం రామారావు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి అధికారానికి వచ్చిన తర్వాత నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ఆకాశాన్నంటుతున్నాయని , మరోవైపు ప్రజల కొనుగోలు శక్తి రోజుకి రోజుకి తగ్గిపోతుందని, నిరుద్యోగం పెరుగుతుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపాలని, ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. నూతన మద్యం విధానం పేరుతో బెల్టు షాపులను పెంచి, రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరుగా భావిస్తుందని

మహాసభలో మాట్లాడుతున్న పాశం రామారావు

చెప్పారు. సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలను మోపుతుందని చెప్పారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో వేలాదిమందికి ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇస్తామని లోకేష్ వాగ్దానం చేశారని ఆ వాగ్దానాన్ని వెంటనే అమలు జరపాలని కోరారు. కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి, యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా పంట రుణాలు ఇవ్వాలని చట్టంలో మార్పులు చేయాలని కోరారు. మహాసభలో జిల్లా నాయకులు దండా లక్ష్మీనారాయణ, బైర గాని శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం జెట్టి బాలరాజు కన్వీనర్‌గా 7గురితో మండల కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వై స్టాలిన్, వై బ్రహ్మేశ్వ రరావు, ఎస్ యోగేశ్వరరావు, ఎం నాగమల్లేశ్వరరావు, బి చిరంజీవి, స్వర్ణగౌరి, జి శ్రీనివాసరావు, పోతురాజు, భారతి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిసిఐ కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండల మహాసభలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

సిసిఐ కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేయాని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు డిమాండ్‌చేశారు. శుక్రవారం ఫిరంగిపురం మండలం తృతీయ మహాసభ మండలంలోని పొనుగుపాడులో చాల్లా అంజిరెడ్డినగర్‌లో నిర్వహించారు. మహాసభలో మహిళలపై దాడులను అరికట్టాలని, పొనుగుపాడు నుండి నరసరావుపేట హైవే రోడ్డును పునర్‌నిర్మించాలని, మార్కెట్‌యార్డుల్లో సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా పత్తి కొనుగోలు చేయాలని, ఎర్రగుంటపాడు తాళ్లూరు మధ్య రోడ్డును, తకెళ్లపాడు, కొర్రపాడు మధ్య రోడ్డును పునర్ నిర్మించాలని మహాసభలో తీర్మానాలు చేశారు. తొలుత జెండా ఆవిష్కరణ, అమరులకు మహాసభ నివాళు లర్పించారు. సభలో సిపిఎం నాయకులు అప్పారావు, బైరగాని శ్రీనివాసరావు మాట్లాడుతు ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐదుగురు సభ్యులతో మండల కన్వీనర్‌గా షెక్ మస్తాన్‌వలితో కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మార్పులు లలిత కుమారి, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, ఎ అంకమరావు, చందు రామారావు తదితరులు పాల్గొన్నారు.

మూతికి నల్ల మాస్కులతో నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు న్యాయంగా తనకు రావాల్సిన బకాయిల కోసం యాజమాన్యం స్పందించ కపోవడంతో శనివారం మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని దీక్ష శిబిరంలో తమ నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు చేస్తున్న దీక్షలు 20 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ యాజమాన్యం నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కార్మికులు అర్ధాకలతో, ఇబ్బందులతో అల్లాడుతుంటే, యాజ మాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరి ంచాలని డిమాండ్ చేశారు. పరిష్కారానికి ముందుకు రాకపోతే జరిగే పరిణామాలకు యాజమాన్యం బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే స్టీవెన్, ఆశీర్వాదం, యెహోషువ, ఇస్రాయిల్, సాంబయ్య, నవనీతం, ఎం సామ్రాజ్యం, శారద, రహమద్బి, సారమ్మ, ఎస్.కె ఇమంబి, ఎస్ కే భాష, ఆసిఫ్, కృష్ణ, పి లై, సుబ్బారావు, దుర్గమ్మ , తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కొల్లిపర

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తక్షణ పెట్టుబడి సాయంగా రైతు, కౌలు రైతులకు రూ.20వేలు పెట్టుబడి సాయం అందేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు మొలక శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అధికధరలను విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ ఉచిత ఇసుకను సక్రమంగా పేద ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు వరదలు

కారణంగా నష్టపోయిన, పాడైపోయిన మోటార్ల కు మీటర్ల కు పరిహారం అందించాలని, పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు రైతులకు సాయం చేయాలని కోరారు. దుగ్గిరాల శుభం కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు వెంటనే నష్టపరిహారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా చంద్రశేఖర్, జిలుగు ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి సమ్మెలోకి పారిశుధ్య కార్మికులు

మద్దతు కోరుతూ సిఐటియు ఆటో ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్లో ఐల ఆధ్వర్యంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించక పోవడంతో ఈనెల 18 తేదీ నుండి సమ్మెలోకి వెళుతున్నట్లుగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ తెలిపారు. ఈ మేరకు శనివారం మంగళగిరి పట్టణంలోని ఆటో నగర్లో ఆటోనగర్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో షాప్ యజమానుల దగ్గరికి వెళ్లి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా జీతాలు చెల్లించకపోవడంతో సమ్మెలోకి కార్మికులు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చాలీసాలని వేతనాలు 10,500 మాత్రమే నెలకు ఇస్తున్నారని అన్నారు. అవి కూడా సక్రమంగా చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులు పెట్టడం సరికాదని అన్నారు. పారిశుధ్య కార్మికులు ఏమి తిని పనిచేయాలని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు కార్మికులు ఆటోనగర్లో సహాయ సహకారాలు అందించాలని కోరుతూ షాపుల యజమాలను కార్మికులు కలిసి విన్నవించారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లను రెగ్యులర్ చేసి పట్టాలివ్వాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

గత 40 సంవత్సరాలకు పైబడి ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామ పరిధిలో నివాసముంటున్న పేదల ఇళ్ళను రెగ్యులర్ చేసి, పట్టాలు ఇవ్వాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామ రెండవ శాఖ మహాసభ సిపిఎం నాయకులు కాజ పెద వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా జెండాను సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు ఆవిష్కరించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొ ంటున్న అనేక స్థానిక సమస్యలను పరిష్కరించాలని శాఖ మహా సభ తీర్మానించింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు, మురుగు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. తాగునీటి సమస్యతో వాటర్‌ప్లాంట్స్‌పై ఆధారపడాల్సి వస్తుందన్నారు. పిడబ్ల్యూడి పోరంబోకు స్థలాలోల 40ఏళ్లగా ఉంటున్న పేదల ఇళ్లకు ఇళ్లను రెగ్యులర్ చేసి పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఆగస్టు నెలలో కురిసిన అధిక వర్షాలకు పంట పొలాలు నీట మునిగి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలన్నారు. అనంతరం రెండవ శాఖ నూతన కార్యదర్శిగా కాజ వెంకటేశ్వరరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అమ్మిశెట్టి రంగారావు, ఎన్ కిషోర్‌బాబు, చేబ్రోలు సాయిబాబు, కాజ శ్రీనివాసరావు, చుక్కా మస్తానరావు, కాజ సురేష్ పాల్గొన్నారు.

వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ అనుమతించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు ఉండాలని, ర్యాంపులతో డ్రైన్లు ఆక్రమిం చకుండా చూడాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళికా అధికారులను ఆదేశించారు. శనివారం రోజువారి పర్యటనలో భాగంగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు తనిఖీలలో భాగంగా శ్యామలనగర్, బృందావన్‌గార్డెన్స్, రెడ్డిపాలెం ప్రాంతాలలో పర్య టించి, నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు ఉన్నది లేనిది పరి శీలించారు. అపార్ట్మెంట్ల వద్ద ర్యాంపులు డ్రైన్లు, రోడ్లపైకి ఉండటం గమనించి, వెంటనే ర్యాంపులు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనంతరం పర్యటనలో భాగంగా గుజ్జనగుండ్ల సెంటర్ నుండి చేబ్రోలు హనుమయ్య కంపెనీ వరకు తొలగించిన వీధి వ్యాపారులు, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పర్యటించి, ట్రాఫిక్ అంతరాయం లేకుండా వెడింగ్ హాకర్స్ జోన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గుజ్జనగుండ్ల జంక్షన్‌లో తొలగించిన తోపుడు బండ్ల వీధి వ్యాపారులకు హాకర్ వెండింగ్ జోన్స్ 3 రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్క వీధి వ్యాపారి రోడ్లు డ్రైన్లు అక్రమించకుండా సహకరించాలని కోరారు. సదరు పర్యటనలో కార్పొరేటర్ మానం పద్మశ్రీ , సిటీ ప్లానర్ రాంబాబు అధికారులు పాల్గొన్నారు.

కెటిల్‌బెల్ పోటీల్లో జావీద్‌కు కాంస్యం

ప్రజాశక్తి-గుంటూరు

పూణేలో నవంబర్ 8-10తేదీ వరకూ జరిగిన వరల్డ్ కెటిల్‌బెల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ కెటిల్ బెల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గుంటూరుకు చెందిన ఎండి జావీద్ అహ్మద్ పాల్గొని కాంస్య పతం సాధించాడని ఎపి గిరేవోయ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పి.వి.రాఘవశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఎండి జావీద్ అహ్మద్ వన్ ఆర్మ్ లాంగ్ సైకిల్(24 కెజిల) కెటిల్ బెల్ 10 నిమిషాల ఈవెంట్‌లో కాంస్యం సాధించాడన్నారు. ఈ సందర్భంగా జావీద్‌కు పలువురు అభినందనలు తెలియజేశారు.

నియోజకవర్గం నిండా సమస్యలే

అసెంబ్లీలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి - తుళ్లూరు

'అధ్యక్షా..నా నియోజక వర్గంలో (తాడికొండ) 3,200 ఇళ్ళు నిర్మించగా 3,000 మంది వాటిల్లో నివాసం ఉంటు న్నారు. పేదలు, మధ్యతరగతికి చెందినవారు నివాసం ఉంటున్న గృహాల వద్ద సరైన సదుపాయాలు లేవు. పేదలను త్రిశంకు స్వర్గంలో ఉంచినట్లు ఉంది. ఇందుకు ఎవరు బాధ్యులు..'? ప్రభుత్వమా.. అధికారులా..అధికారులు కాకపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలి..' ఇదేదో ప్రతిపక్ష పార్టీ వాళ్ళు అన్నది కాదు. అధికార పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ శనివారం అసెంబ్లీలో అన్న మాటలివి. నియోజక వర్గంలో పేదల ఇళ్ల వద్ద సదుపాయాలు, కొండవీటివాగు, కొటేళ్లవాగు అంశాలపై ఎమ్మెల్యే అసెంబ్లీలో నిర్మొహమాటంగా మాట్లాడారు. నియోజక వర్గంలో పేదల కిచ్చిన గృహాల వద్ద సరైన డ్రెయినేజీ, పారిశుధ్యం, రవాణా సౌకర్యం లేదని శ్రావణ్ కుమార్ శాసన సభలో మాట్లాడుతూ చెప్పారు. తన అభ్యర్ధన మేరకు రాజధాని ప్రాంతం దొండపాడులోని గృహ సముదాయాలను పురపాలక శాఖ మంత్రి నారాయణ పరిశీలించారని, అక్కడ పారిశుధ్యం లోపించి దుర్వాసన వస్తోందని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల గురించి పేదలు ఎవరిని అడగాలి.. ఒక అమ్మాయి కాలేజీకి వెళ్ళాలి అంటే ఎలా వెళుతుంది.. మంచినీరు ఎక్కడ నుంచి తెచ్చుకోవాలో తెలియని పరిస్థితి నెల కొందని ఎమ్మెల్యే చెప్పారు. కొన్ని ఇళ్ళు ఖాళీగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి సేవించడం లాంటివి జరుగుతున్నాయన్నారు. వివిధ పథకాల ద్వారా పేదల ఖాతాల్లో జమ అయ్యే సొమ్మును ఇళ్ల కిస్తీ పేరుతో బ్యాంకులు లాక్కుంటున్నాయని చెప్పారు. పేదల ఇళ్ల వద్ద సదుపాయాల లేమికి కారణం ప్రభుత్వమే అయితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. తాడికొండ, మంగళగిరి నియోజక వర్గాలకు దుఃఖదాయినిగా పేరొందిన కొండవీటి వాగు అంశాన్ని కూడా శాసనసభలో ప్రస్తావించారు. కొండవీటివాగు వల్ల లాం వద్ద వాగు, పెదపరిమి లోని కొటేళ్లవాగు పొంగి పంట నష్టం, ప్రాణ నష్టంతో పాటు రాజధానికి రాకపోకలు నిలిచిపోతు న్నాయని, గతంలో టిడిపి ప్రభుత్వం బ్రిడ్జిల నిర్మాణానికి రూ.13.6 కోట్లు కేటాయించిందని, అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం పనులు చేపట్టలేదని అన్నారు. ప్రభుత్వం స్పందించి బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

బాలల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాలల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సహకారం అందించడం అధికారుల బాధ్యతని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలల్లోని పిల్లల్లో ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన వైద్యం, పోషకాహారం అందించాలని ఎఎన్ఎంలను ఆదేశించారు. శనివారం నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్ శ్రీతిలక్ మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమం ద్వారా 6 నెలల వయసు నుంచి 15 ఏళ్ల వయసు వరకూ పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందన్నారు. ఆరేళ్ల దాటిన పిల్లలకు అంగన్ వాడీ కేంద్రాల్లో, ఒకటి నుంచి పదవ తరగతి విద్యార్థులకు పాఠశాలల్లో ఎప్పటికప్పుడు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అందించే పోషకాహారాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రవి, డీఈవో చంద్రకళ, ఆర్బీఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ రాజరాజేశ్వరి, ఆర్డీవో మధులత, తహశీల్దార్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలం విరెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రేవతి భాయ్ విద్యార్థినిలకు వైద్య పరీక్షలు చేశారు. ఆమె మాట్లాడుతూ ఏడాదికి 2 సార్లు అంగన్వాడి, ఎలిమెంటరీ, హైస్కూళ్లలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 6 నెలల నుండి 16 ఏళ్ల వయసు లోపు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందిస్తామన్నారు. చర్మ, చెవి, కంటి, శ్వాసకోశ ,గుండె ఊపిరితిత్తులు, బుద్ధి మాంద్యం మొదలైన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. సర్పంచ్ బత్తుల నాగమ్మ, హెల్త్ సూపర్వైజర్ సురేష్ కుమార్, సిబ్బంది ఆంజనేయులు, ఆశ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

పిల్లల ఆరోగ్య రక్షణకై రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం చేపట్టినట్లు ఎంపిడిఒ కె.ప్రభాకరరావు అన్నారు. కొచ్చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరు సచివాలయాలలోని పిల్లలకు చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే కొచ్చర్ల జెడ్‌పి పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఏడాదికి రెండుసార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఆరోగ్యవంతమైన సమాజంతోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నేటి పిల్లలు రేపటి పౌరులుగా ఎదగాలంటే ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. కొచ్చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సిహెచ్ సిరివెన్నెల మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరిచేరవన్నారు. రక్తహీనతను అధిగమించేందుకు ఐరన్ టాబ్లెట్లు, నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ప్రాథమిక పరీక్షల అనంతరం అవసరమైన వారికి మరిన్ని వైద్య సేవల కోసం డిఐఈసి (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్)కు పంపుతామని వివరించారు. కార్యక్రమంలో సిడిపిఒ బి.అరుణ, ఎంపీహెచ్ఈఓ కె.సాంబశివరావు, ఎంపీహెచ్ఎస్ వీవీ నరసింహారావు, ఎఎన్ఎంలు సీతాబాయి, రామలక్ష్మమ్మ, ఎంపిహెచ్ఎ బి.శివకృష్ణ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నరసరావుపేటలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరు పి.హెచ్.సి.పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమాన్ని డాక్టర్ ధనుష్ శనివారం ప్రారంభించారు. పి.హెచ్.సి.పరిధిలోని అన్ని సబ్ సెంటర్స్ పరిధిలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి గురువారం, శనివారంలలో అన్ని అంగన్వాడీ, పాఠశాలల్లో 6 నెలల నుండి 18 ఏళ్లలోపు పిల్లలకు పుట్టుకతో పాటుగా వచ్చే జన్యులోప సంబంధించిన వ్యాధులు, వైకల్యం సమస్యలను గుర్తించి వారిని గుంటూరులోని డిఐఈసి సెంటర్‌కి పింపించి శస్త్ర చికిత్సలు చేయిస్తామని, ఉపకరణాలు అందజేస్తారని పి.హెచ్.సి.వైద్యాధికారి డాక్టర్ ధనుష్ వివరించారు.

హెచ్ఐవిపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి

పట్టణంలోని ఎస్‌బిజి, వేద నర్సింగ్ కళాశాలలో హ్యాపెన్ టీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ జి.జయరాజు మాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధి కాదని, హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా సమాజంలో కలిసి జీవించేలా తోడ్పడాలని సూచించారు. హెచ్ఐవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ వ్యాధి సోకితే తీసుకోవలసిన చికిత్స గురించి, హెచ్ఐవి యాక్ట్ 2017, ఏఆర్టీ మందులు వాడకం, అవసరమైతే టోల్ ఫ్రీ నంబర్ 1097 గురించి వివరించారు. కళాశాలల ప్రిన్సిపాల్ మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, చింతాడ రమేష్, ఎఎన్ఎం సిహెచ్ అమ్మాజీ, ఓఆర్ డబ్ల్యూటి నాగలక్ష్మి పాల్గొన్నారు.

చెత్త రహిత మాచర్లకు సహకరించాలి

ప్రజాశక్తి- మాచర్ల

చెత్త రహిత పురపాలక సంఘంగా మాచర్లను తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు కోరారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ మాచర్ల మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 పోటీల్లో మెరుగైన ర్యాంకు సాధన కోసం, మాచర్ల పట్టణాన్ని ఓడిఎఫ్++ తీర్చిదిద్దుటకు, చెత్త రహిత పట్టణాలలో స్టార్ రేటింగ్ గార్బేజ్ ఫ్రీ సిటిగా ఉంచుటకు పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయి బహిరంగ మలమూత్ర విసర్జన పట్టణంగా ఉంచుట, ప్రజలు వారి ఇంటి వద్దే తడి,పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని కోరారు. సవరించిన ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (పిడబ్ల్యూఎం) రూల్స్ 2024 ప్రకారం నాన్ బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ బ్యాగులు ఒకేసారి ఉపయోగించే ప్లాస్టిక్ ఉత్పత్తులు 120 కంటే తక్కువ మైక్రాన్స్ ఉన్న వాటిని వినియోగించరాదన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఎస్‌యుపి) వస్తువులను నిషేధించినట్లు చెప్పారు. ఈ విషయాలపై ఎవరికైనా అభ్యంతరాలుంటే 15 రోజుల్లోపు తెలపాలని కారురు.

ఉపాధ్యాయుడు కూరాకుల శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని నాగవరానికి చెందిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు కూరాకుల శ్రీనివాసరావు శనివారం మరణించారు. ప్రస్తుతం ఆయన నాగవరం ఎంపీయూపి పాఠశాలలో పని చేస్తున్నారు. ఆయన భౌతికకాయాన్ని ఎంఈఓ ఏకుల ప్రసాద్, గణేష్, సిఆర్‌పి సత్తార్, సిబ్బంది జరీనా, పున్నారావు, ఉపాధ్యాయులు సందర్శించి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన పోలీసులకు ఎస్పీ పరామర్శ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : విధి నిర్వహణలో భాగంగా మండల కేంద్రమైన వెల్దుర్తి వెళ్లి వస్తున్న నాగార్జున సాగర్ ఎస్.ఐ షేక్ మొహమ్మద్ షఫీ, హోంగార్డు నాగెండ్ల బ్రహ్మం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. నరసరావుపేట పట్టణంలోని జిబిఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బ్రహ్మంను, మాచర్ల రవితేజ హాస్పిటల్‌లో నందు చికిత్స పొందుతున్న నాగార్జునసాగర్ ఎస్ఐ షేక్ మొహమ్మద్‌ని పల్నాడు జిల్లా ఎస్పి కె.శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు, పరిస్థితిపై ఎప్పటికప్పుడు తమకు సమాచారం ఇవ్వాలని స్థానిక పోలీసు సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు.

చనిపోయిన వారికీ కూలిచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు

పని ప్రదేశాల్లోనూ వసతులు కరువు - సామాజిక తనిఖీ ప్రజావేదికలో డ్వామా పీడీ

మాట్లాడుతున్న డ్వామా పీడి సిద్ధ లింగయ్య

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

జాతీయ గ్రామీణ ఉపాధిని నూరు శాతం అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని పల్నాడు జిల్లా డ్వామా పీడీ సిద్ధ లింగయ్య కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కొంతమంది ఫస్ట్ ఎయిడ్, తాగునీరు వంటి మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనికి హాజరు కాని వారిని హాజరైనట్లుగా అటెండెన్స్ రిజిస్టర్ దిద్దినట్లు గుర్తించామని, పని ప్రదేశాల్లో నేమ్ ప్లేట్లు కూడా ఏర్పాటు చేయలేదని, చనిపోయిన వారి పేర్ల మీద కూడా కొందరికి పేమెంట్లు చేయడం జరిగిందన్నారు. వేలిముద్రలు, సంతకాలు లేకుండానే పేమెంట్లు ఎలా ఇచ్చారని పలువురు ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చేసిన పని దినాల మచ్చుర్ రిజిస్టర్‌కు, ఎం.బుక్‌కు పొంతన లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఒకే ఇంట్లో భార్యాభర్తల పేరిట రెండు జాబ్ కార్డులను మంజూరు చేయించి వారికి డబ్బులు ఇచ్చారని, ఇందుకు సహకరించిన ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పలు గ్రామాల్లో చనిపోయిన వారికి రోజుల తరబడి పేమెంట్లను వారి ఖాతాలలో జమ చేశారని, నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యం వల్లే కిందిస్థాయి సిబ్బంది అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగానికి పాల్పడిన ఉద్యోగుల నుండి త్వరలో రికవరీలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పి జెఎస్ రాజు, ఎంపీడీవో ఫణికుమార్ నాయక్, కె.మల్లికార్జునరావు, ఏపీవో నాగశ్రీనివాసరావు పాల్గొన్నారు.

40 ఏళ్ల తర్వాత అ'పూర్వ' కలయిక

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : 40 ఏళ్ళ క్రితం ఆడిపాడారు. ఆ తరువాత విడిపోయారు. సుదీర్ఘ జీవన ప్రయాణంలో విభిన్నదారుల్లో సాగి వివిధ వృత్తులు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడ్డారు. మళ్లీ అందరం కలుసుకుంటే ఎంత బాగుండూ అనుకున్నారు. అనుకున్నదే తడవుగా సుమారు 50 మంది చిరునామాలను సేకరించారు. 1983-84 బ్యాచ్ 10వ తరగతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శనివారం మరోసారి విజయపురిసౌత్‌లోని అదే పాఠశాలకు చేరుకున్నారు. ఒక్కసారిగా అందరిలో ఉద్వేగం... ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ ఉన్నతికి దోహదపడిన గురువులను గుర్తు చేసుకున్నారు. అపురూపమైన జ్ఞాపకాలను తమ స్నేహబంధానికి గుర్తుగా ఫొటోలు దిగారు. నాటి గురువులు బేగ్ మాస్టర్, ప్రభాకర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో చాంద్ పాషా, వై.రంగనాయకులు, డివి సుబ్బారావు, కె.భాస్కర్‌రావు, వసంత, శ్యామల, రత్నకుమారి, చిన్నా నాయక్, శంకరమ్మ, లూసి, అనురాధ, జ్ఞానకుమార్, విల్సన్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శ్రీనివాస్, రాజు, యోగి, శ్రీను పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రోటరీక్లబ్ 'నేషన్ బిల్డర్' అవార్డులు

అవార్డుతో సత్కారం పొందుతున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- మాచర్ల

ఉపాధ్యాయులు మార్గనిర్దేశకులని, సమాజంలో వారి సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజి ప్రొఫెసర్ డాక్టర్ బి.సూర్యనారాయణ అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలాల్లోని 25 ఉన్నత పాఠశాలల్లోని 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపికచేసి నేషన్ బిల్డర్ అవార్డులు అందించి, సన్మానించారు. శనివారం స్థానిక వైభవ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సూర్యనారాయణ మాట్లాడుతూ అమ్మానాన్నల తర్వాత గురువు స్థానం చాలా గొప్పదని, పిల్లల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, బాధ్యతతో కూడుకుందని తెలిపారు. కెసిపి సిమెంట్స్ జిఎం వి.వెంకటరమణ మాట్లాడుతూ పిల్లల్లో ర్యాంకుల కంటే విద్యార్థుల నడవడిక, వినయం, క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనే నైపుణ్యాలు పొంపొందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ రామకో టయ్య, అవార్డుల ప్రదానోత్సవ కన్వీనర్ జెవికెఎస్.ప్రసాద్, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణకుమారి, ఎన్.సురేఖ, కోశాధికారి ఎ.లక్ష్మీ, దాతలు కె.నాగేశ్వరరావు, డాక్టర్ మురహరిరావు, సభ్యులు ఐ.నరసింహారావు, టి.సత్యప్రసాద్, ఎ.కోటేశ్వరరావు, నాగూర్‌వలి, రామ్మూర్తి, ఎం.నాగేశ్వరరావు, పి.నరసింహారావు, డాక్టర్ దశరధ, టి.రాధ పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు బహుమతులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీల్లో ఎత్తిపోతల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. వ్యాసరచనలో శ్రీచందన మొదటి స్థానంలో నిలవగా, డ్రాయింగ్‌లో అంకిత రెండవ స్థానం, ఉపాధ్యాయిని బత్తుల ప్రవల్లికకు నేషనల్ బిల్డర్స్ అవార్డును రోటరీ క్లబ్ నిర్వహకులు అందచేశారు. పలువురు విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు పొందారు. వీరిని పాఠశాల హెచ్‌ఎం దుర్గాభవాని, రోటరీ క్లబ్ నిర్వాహకులు కె.కృష్ణ కుమారి, ప్రెసిడెంట్ ఎన్.సురేఖ, సెక్రటరీ డాక్టర్ కె.రామకోటయ్య, నాగుర్‌వలి, ప్రసాద్, ఉపాధ్యాయినులు ఎలిజబెత్ రాణి, వాణి, ప్రవల్లిక అభినందించారు.

ప్రజాశక్తి 7

గుంటూరు జిల్లా

ఆదివారం 17 నవంబర్ 2024

తెనాలిలో దీపం-2 పథకం అమలు

సుగాలీకాలనీలో కుటుంబానికి సిలిండర్ అందజేసిన మంత్రి

అదనపు సమాచారానికి 1967 టోల్ ఫ్రీ నంబరు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలనే సదుద్దేశంతో ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక సుల్తానాబాద్ సుగా కాలనీలో ఏర్పాటుచేసిన దీపం-2 పథకం కార్యక్రమంలో మనోహర్ పాల్గొని మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలెండర్లను పంపిణి చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దీపం-2 పథకం మహిళలకు ఒక వరమన్నారు. రాష్ట్రంలో ప్రతికూల ఆర్థిక పరిస్థితులు నెలకున్నా కూడా ప్రతి కుటుంబంలో వెలుగులు నింపేందుకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటివరకూ రాష్ట్ర వ్యాప్తంగా 28 లక్షల గ్యాస్ బుకింగ్స్ జరిగాయన్నారు. ఈ పథకం ద్వారా 1.55 కోట్ల మంది లబ్దిపొందొచ్చన్నారు. ప్రతిష్టాత్మకంగా రూ 2.7 వేల కోట్ల ప్రాథమిక అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందన్నారు. అర్హత కల్గిన ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలెండర్ పంపిణి చేస్తామన్నారు. నవంబర్ నుంచి మార్చి 31 లోపు సిలెండర్లు బుక్ చేసుకోవచ్చన్నారు. సిలెండర్ బుకింగ్‌కు చెల్లించిన నగదును పట్టణాల్లో 24 గంటలు, గ్రామాల్లో 48 గంటల్లో తిరిగి లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తామన్నారు. యాక్టివ్ గ్యాస్ కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ ఉన్న ప్రతి ఒక్క వినియోగదారులు ప్రభుత్వం ప్రకటించిన మూడు ఉచిత సిలిండర్ల పథకానికి అర్హులని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయల సిబ్బంది ద్వారా ఆధార్ , రేషన్ కార్డులను ముందుగా కెవైసి అనుసంధానం చేయించుకోవాలన్నారు. అదనపు సమాచారాన్ని జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నంబరు 1967 సంప్రదించవచ్చన్నారు. ప్రతీ కుటుంబం ఆర్థికంగా బలపడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, డిఎస్ఒ కోమలి పద్మ, సిఎస్‌డిటి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సుగాలి కాలనీలో గ్యాస్ సిలెండర్ అందజేసిన మంత్రి నాదెండ్ల

రోడ్డు మరమ్మతులను పరిశీలించిన మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల పరిధిలోని దుగ్గిరాల రేవేంద్రపాడు గ్రామాల మధ్య తెనాలి విజయవాడ రహదారికి జరుగుతున్న మరమ్మతు పనులను రాష్ట్ర ఆహార పౌర సరఫరా వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం దుగ్గిరాల గ్రామం వద్ద పరిశీలించారు. పనులకు సంబంధించి అధికారులను సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఖచ్చితమైన నాణ్యతతో నిర్మించాలని కోరారు. ఈ రహదారిపై ప్రమాదాలు అధికంగా జరుగుతుండటంతో మంగళగిరి శాసనసభ్యులు మరియు విద్యా ఐటి మంత్రి నారా లోకేష్ యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా దుగ్గిరాల గ్రామంలోని ప్రధాన రహదారి పునర్ నిర్మాణ పనులు శనివారం ముగిశాయి.

ఓటు బ్యాంకు కోసమే రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్

ప్రజాశక్తి - మంగళగిరి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, సుప్రీంకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పు రద్దు చేయాలి అని మాల సంఘాల అధ్యక్షులు మల్లెల వెంకట్రావు డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీల స్థితిగతులను అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కమిషన్‌ను నియమించే అధికారం లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం జాతీయ ఎస్సీ కమిషన్ ఉండగా వేరొక కమిషన్‌ను వేయడం వారు కోరుకున్న విధంగా తమ రాజకీయ, ఓటు బ్యాంక్ ప్రయోజనాలు కొరకు మాత్రమే రాజు రంజన్ మిశ్రా కమిషన్ వేశారని ఆయన మండిపడ్డారు. తప్పుడు లెక్కలతో మాల సామాజిక వర్గాన్ని అణిచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఏ అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు. సమా వేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు, రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్, రాష్ట్ర అధ్యక్షులు, బేతాళ శరత్ బాబు, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు చెప్పిడి వెంగళరావు, జై భీమ్ పీపుల్స్ జేఏసీ అంబటి కొండలరావు, జాతీయ అధ్యక్షులు అంబేద్కర్ ఆశయ సమాజ్, దండేల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని హోర్డింగ్‌లు, బ్యానర్లు తొలగింపు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిని స్వచ్ఛ మంగళగిరిగా తీర్చి దిద్దుటంలో భాగంగా ఎంటిఎంసి నిబంధనలకు లోబడి నగరంలో ఇకపై ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే హోర్డింగ్‌లు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ షేక్ అలీం భాషా శనివారం ఒక ప్రకటన తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో డివైడర్లు, రోడ్ల కూడళ్ళలో, బహిరంగ ప్రదేశాలలో, ప్రైవేట్ స్థలాల్లో మరియు రహదారుల వెంబడి ఉన్న హోర్డింగ్‌లలో అనుమతి లేని రాజకీయ, వ్యాపార, వాణిజ్య, సినిమా, విద్యా సంస్థ, హాస్పిటల్, ప్రైవేట్, ఫంక్షన్ల మొదలగునవి బ్యానర్లను తొలగించుట జరుగుతుందని పేర్కొన్నారు.

లిడ్ క్యాప్‌లో నిరుద్యోగులకు అవకాశమివ్వాలి

మంత్రి డోలా బాల వీరాంజనేయులకు కలిసిన చర్మకార సేవా సంఘం నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

లిడ్ క్యాప్ సంస్థలో మాదిగ నిరుద్యోగులకు బదులుగా రిటైర్డ్ ఉద్యోగులను తిరిగి తీసుకోవడం అన్యాయమని, ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు అన్నారు. లిడ్ క్యాప్ సంస్థలో రిటైర్డ్ ఉద్యోగులకు బదులుగా మాదిగ నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని కోరుతూ వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులుకు శనివారం ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుల్లా రాజారావు వినతి పత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ లిడ్ క్యాప్ సంస్థ గత నెల 30 న లిడ్ క్యాప్ సంస్థలో పనిచేయుటకు గతంలో సంస్థలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులను తీసుకుంటామని నిరుద్యోగ ప్రకటన విడుదల చేయటం మాదిగ నిరుద్యోగులకు అన్యాయం చేయడమే అన్నారు. రాష్ట్రంలో లిడ్ క్యాప్ లో శిక్షణ పొందిన 1,20,000 మంది మాదిగ నిరుద్యోగ యువతీ, యువకులు ఉండగా, రిటైర్డ్ అయిన ఉద్యోగులను తిరిగి తీసుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయోత్సవ సభలో మాదిగలు కూడా ఎన్డీఏ కూటమిలో ఒక భాగమని అన్నారని, మాదిగలు చంద్రబాబు నాయుడును పెద్దన్నగా గుర్తించామని, లిడ్ క్యాప్ సంస్థలో రిటైర్డ్ ఉద్యోగులకు బదులుగా మాదిగ నిరుద్యోగులను తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సేవ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు మల్లేష్ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - తుళ్లూరు : శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఆదివారం స్థానిక హెచ్ ఎస్ ఆర్ కల్యాణ మండపం ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బండ్ల ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బండ్ల పట్టాభి రామయ్య శనివారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా శంకరకంటి వైద్యశాలలో వసతులు కల్పించి శస్త్ర చికిత్స చేస్తారని పట్టాభిరామయ్య తెలిపారు.

ఎస్‌విలో షూటింగ్‌బాల్ జిల్లాస్థాయి ఎంపికలు

ప్రజాశక్తి - తాడికొండ

షూటింగ్ బాల్ అండర్-17, అండర్-19 జిల్లా స్థాయి ఎంపికలు తాడికొండలోని యస్.వి.వి.హైస్కూల్ లో శనివారం నిర్వహించారు. ఈ ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా వందమంది బాల, బాలికలు హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులకు నవంబరు 23,24,25న అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, షూటింగ్ బాల్ కార్యవర్గ సభ్యులు రవిబాబు, కిషోర్, నరేష్, రవికాంత్ పాల్గొన్నారు.

ఫోటో 3. మంగళగిరి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తున్న చేనేత నాయకులు

బడ్జెట్‌లో చేనేతకు రూ.2వేల కోట్లు కేటాయించాలి

ప్రజాశక్తి - మంగళగిరి : చేనేతలను విస్మరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేత పరిశ్రమకు జరిగిన అన్యాయాన్ని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్ అన్నారు. శనివారం మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో వారు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం వైయస్సార్ నేతన్న నేస్తం పేరుతో ప్రతి సంవత్సరం రూ. 24 వేల చొప్పున సుమారు 80 వేలమంది చేనేత కార్మికులకు నేరుగా బ్యాంక్ అకౌంట్‌లో వేశారన్నారు. అప్పటి ప్రతిపక్ష నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు లక్షల మంది చేనేత కార్మికులు ఉన్నారని వైసీపీ ప్రభుత్వం కేవలం 80,000 మందికే నేతన్న నేస్తం అమలు చేయడం దారుణమని మొత్తం మూడు లక్షల మందికి చేనేత కార్మికులకు నేతన్న నేస్తం ఇవ్వాలని అనేక సందర్భాలలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే చేనేత సహకార సంఘం కాపాడుతామని ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు ఇనమాల శివరాం ప్రసాద్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, వాస పల్లపు రాజు, రామనాథం పరమేశ్వరరావు, బల్ల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో శనివారం ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ ప్లాస్టిక్ రహిత డ్రైవ్ లో సైన్స్, ఫార్మసీ కళాశాలల నుంచి 150 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వర్సిటీలోని పలు ప్రాంతాల్లో ప్లాస్టిక్ చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వాలంటీర్లను ఉద్దేశించి విసి కె గంగాధరరావు మాట్లాడుతూ చదువుతోపాటు వ్యక్తిగత క్రమశిక్షణ, పరిసరాల పరిశుభ్రత జీవన విధానంలో ఒక భాగం కావాలని సూచించారు. వర్సిటీని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి దివ్యతేజోమూర్తి, అధికారులు డి శ్రీనివాసరావు, కె సృజన తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు నిజాయితీనే గుర్తింపు

'జర్నలిజం బేసిక్స్' పుస్తకావిష్కరణలో మంత్రి పార్థసారథి

ప్రజాశక్తి - మంగళగిరి

రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం- జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) ప్రత్యేక పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర జర్నలిస్టులకు మంత్రి పార్థసారథి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిజం బేసిక్స్ పుస్తకం తనను ఎంతో ఆకట్టుకుందని, కొత్తగా జర్నలిజం లోకి ప్రవేశించే వారికి ఈ పుస్తకం ఒక దిక్సూచి వలె ఉంటుందని పేర్కొన్నారు. ఎప్పుడైతే జర్నలిస్టు నిజాయితీతో, చిత్తశుద్ధితో ఉంటాడో అప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం, జర్నలిస్టులు మెడకాయల మస్తాన్ రావు,బత్తుల సాంబశివరావు, లోకం చెప్పని నిజం ఎడిటర్ ఎస్.కె రఫీ, తెలుగుదేశం పార్టీ మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, ఈపూరిన్ టీవీ18 డైరెక్టర్ డాక్టర్ ఈపూరి శేషగిరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : శనివారం తాడేపల్లి పట్టణంలోని నులకపేట ప్రెస్ క్లబ్ వద్ద జాతీయ పత్రికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు టీ నాగిరెడ్డి, జొన్న వెంకటేష్, ప్రెస్ క్లబ్ ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మీడియా అనేక సవాళ్లు ఎదుర్కొంటుందని తెలిపారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, చిన్న బాబు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఖాతాకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు లబ్ధిదారుల పోస్టల్ ఖాతాలో నేరుగా జమపడాలంటే పోస్టల్ ఖాతాకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి శివ నాగరాజు అన్నారు. మండలంలోని చిలువూరు గ్రామంలో మాట్లాడుతూ 30 వరకు పోస్టాఫీసులో ఆధార్ అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలువూరు మాణిక్యం ఇన్నార్జి ఎంపీపీ షేక్ జబీన్ మాజీ జడ్పిటిసి ఎర్ర జయలక్ష్మి గ్రామ కార్యదర్శి ఎం శరత్ సూపరింటెండెంట్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిదండ్రులే విలువలు నేర్పాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : రానోయే రోజుల్లో కృత్రిమమేధ రాజ్యమేలబోతుందని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. బుర్రిపాలెం శ్రీవివేకానంద సెంట్రల్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న బాలోత్సవ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావి పాటి వీరనారాయణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, ముకుందరావు దంపతులకు ఆదర్శ దంపతుల పురస్కారాన్ని లావురత్తయ్య ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులు ఇవ్వకపోయినా విలువలను నేర్పాలని తెలిపారు. రాజకీయ రంగంలో తనకంటూ ప్రత్యేకత చాటుకున్న నన్నపనేని రాజకుమారిని యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సభాధ్యక్షుడు డాక్టర్ వీరనారాయణ మాట్లాడుతూ, కాలేజీ రోజుల్లో ముకుందరావు తనకు గురవనీ గుర్తుచేశారు, విద్యాభ్యాసం అనంతరం తనకు తొలిగా ఉద్యోగఅవకాశం కల్పించింది డాక్టర్ రత్తయ్య అని చెప్పారు.

నన్నపనేని రాజకుమారి, ముకుందరావులకు మెమెంటో అందజేస్తున్న డాక్టర్ లావు రత్తయ్య

పావులూరి ట్రస్ట్ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు తల్లితండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నిరాదరణకు గురైన తల్లిదండ్రులను చూసిన ఆవేదనతో 17 ఏళ్ల క్రితం ట్రస్టును నెలకొల్పామన్నారు. అనంతరం విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, వివిఎస్సార్ అండ్ ఎన్‌వి ఆర్ కాలేజీ కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, వివేక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు గుత్తా వెంకటరత్నం, డాక్టర్ కె రామరాజు, పావులూరి భానుమూర్తి మాట్లాడారు.

ఎంజె మాణిక్యరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, తదితరులు

మహనీయుడు ఎంజె మాణిక్యరావు : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు

సమైక్యాంధ్ర రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థలు, ముఖ్యంగా అందులో పని చేస్తున్న సిబ్బంది జీవితాలకు కొత్త ఆశలను ఇచ్చిన మహావ్యక్తి ఎంజే మాణిక్యరావు అని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. గుంటూరులోని హిందూ డిగ్రీ కళాశాలలో అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘం, హిందూ కళాశాల అధ్యాపక సంఘం సంయుక్తంగా నిర్వహించిన ఎంజె మాణిక్యరావుగా వర్ధంతి సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ అధ్యాపకులకు సంఘంలో గౌరవప్రదమైన జీవనం కల్పించటానికి మాణిక్యరావు ఎంతో కృషి చేశారని, అలాగే అధికారులతో రాజకీయ నాయకులతో అధ్యాపక సమస్యల మీద నిరంతరం పోరాటం చేసి, అధ్యాపకుల జీవితాలలో వెలుగు నింపిన మహా వ్యక్తి మాణిక్యరావు అన్నారు. మోహన్‌రావు మాట్లాడుతూ, నిస్వార్ధమైన సేవకు మాణిక్యరావు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఆనాడు ఆయన చూపిన మార్గంలోనే సంస్థ ఇప్పటికీ పనిచేస్తుందన్నారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆ మహనీయుడి అడుగుజాడలో మనందరం పనిచేయాలన్నారు. హిందూ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జునప్రసాద్ మాట్లాడుతూ మాణిక్యరావుతో హిందూ కళాశాలకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ డిగ్రీ స్థాయిలో నూతనంగా ప్రవేశపెట్టిన ఆంగ్ల పాఠ్యాంశాలపై కార్యశాలను నిర్వహించారు. కార్యశాలకు ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్ కుమార్ పాల్గొన్నారు.కార్యక్రమంలో హిందూ కళాశాల అధ్యాపక సంఘ అధ్యక్షుడు డాక్టర్ రామిరెడ్డి, కార్యదర్శి పి.వి.రాము, వైస్ ప్రిన్సిపాల్ కెవిఎస్ దుర్గాప్రసాద్ , ఇంగ్లీషు విభాగ అధిపతి డాక్టర్ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

నిందితులతో మమేకం... మూల్యం చెల్లిస్తున్న ఖాకీలు

సాధారణ ప్రజలతో మమేకం అయి ఫ్రెండ్లీ పోలీసు విధానంతో నేరాలను నియంత్రించమని ఉన్నతాధికారులు చెబుతుంటే క్షేత్రస్థాయిలో పోలీసులు నేరస్తులతో, వారికి సంబంధించిన వ్యక్తులతో మమేకం అయి వివాదాల్లో చిక్కుకోవడం పరిపాటిగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉమ్మడి జిల్లాలో అధికార పార్టీ నేతల అండదండలతో పోస్టింగ్‌లు తెచ్చుకున్న అధికారులు కొద్దికాలానికి ఏదో ఒక రాజకీయ వివాదంలో చిక్కుకుని ఉద్యోగాలకు దూరం అవుతున్నారు. పరిస్థితి ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా కన్పిస్తోంది. రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ అరెస్టు వ్యవహారంలో ఇప్పటికే అనేక మంది పోలీసులు తమ ఉద్యోగాలు కోల్పోయారు. రిపబ్లికన్ పార్టీ ఆధ్యక్షులుగా తనకు తాను ప్రకటించుకుని వైసిపి ప్రభుత్వ హయాంలో విశృంఖలంగా రెచ్చిపోయిన బోరుగడ్డ అనిల్ కుమార్‌ను ఇటీవల పలు కేసుల్లో అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు పంపారు. బోరుగడ్డకు హోటల్‌లో మాంసాహార బిర్యానీ పెట్టించి నిబంధనలకు విరుద్ధంగా మర్యాదలు చేశారన్న ఆరోపణలపై ఎఆర్ విభాగానికి చెందిన ఏడుగురు పోలీసులు సస్పెండ్ అయ్యారు. వీరిలో ఒక రిజర్వు ఇన్‌స్పెక్టర్, ఎఎస్ఐ, మరో ఐదుగురు పోలీసులు ఉన్నారు. బోరుగడ్డ అనిల్ వ్యవహారంలోనే గుంటూరు అరండల్‌పేటలో జరిగిన రాచమర్యాదలకు సంబంధించిన వీడియో బయటకు రావడంతో సిఐ కె.శ్రీనివాసరావును ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పించి విఆర్‌కు పంపారు. అంతేగాక స్టేషన్‌లో రాచమర్యాదలు చేసి నిందితుడితో మమేకం అయిన ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్, ఒక కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ ఈనెల 14న సస్పెండ్ చేశారు. అంతేగాక ఈ వీడియో బయటకు రావడా నికి కారణమైన టెక్నిషియన్ శేషు, మరో ఇద్దరిపై డేటా చౌర్యం కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో టెక్నిషియన్ శేషును చిత్రహింసలకు గురి చేశారన్న విమర్శలు వచ్చాయి. పోలీసులు చేసిన తప్పుకన్నా వీడియోలు బయటకు రావడంపైనే పోలీసు ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. రాజకీయ పలుకుబడి, డబ్బు ప్రభావం ఉన్న వారికి ఒక విధంగా సామాన్యులకు మరో విధంగా పోలీసు స్టేషన్లలో ట్రీట్‌మెంట్ ఉంటోందన్న విమర్శలు లేకపోలేదు. ఈ అంశంలో ఉన్నతాధికారులు ఎంత చెప్పినా దిగువ స్థాయి అధికారులు, సిబ్బందిలో మార్పు రావడం లేదు. ఒక రౌడీషీటర్‌గా పోలీసు రికార్డుల్లోకి ఎక్కిన బోరుగడ్డ అనిల్ కుమార్ వైసిపి హయంలో విచ్చలవిడిగా ప్రవర్తిస్తే ఇప్పుడు పాత కేసులు బయటకు తీయడం, కూటమి నాయకులు ఫిర్యాదులపై విచారణ చేపట్టిన పోలీసులు ఎక్కువ మంది వివాదాల్లో చిక్కుకుని ఉద్యోగాలు కోల్పోతున్న విచిత్రమైన పరిస్థితులు జిల్లాలో ఏర్పడ్డాయి. అప్పటి సిఎం జగన్ ఆదేశిస్తే చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌ను చంపుతానంటూ ప్రకటనలు చేసినా అప్పట్లో ఎవ్వరూ స్పందించలేదు. కేసులు నమోదు చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కేసులు నమోదు చేయడం, పాత కేసులు బయటకు తీసి అరెస్టు చేయగలిగినా నిందితుడు వ్యూహాత్మక ఎత్తు గడల ముందు పోలీసులు చిత్తు అయ్యారు. అరెస్టు చేసిన తరువాత పోలీసు కస్టడీకి తీసుకున్న సమయంలో అరండల్‌పేట పోలీసు స్టేషన్‌లో పోలీసులే నిందితుడుతో మమేకం కావడం తీవ్ర దుమారానికి దారితీసింది. సిసి కెమెరాలు ఉన్నాయని తెలిసినా నిందితుడు అసలు ఏమాత్రం భయం లేకుండా వ్యవహరించిన తీరు భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందో వేచిచూడాలి. మంగళగిరిలో టిడిపి కార్యాలయంపై దాడి ఘటనలో కూడా పోలీసులు తొలుత ఇలానే ఉదాశీనంగా వ్యవహరించి ఉద్యోగాలు కోల్పోయారు. మంగళగిరి టిడిపి కార్యాల యంపై దాడి కేసులో ప్రధాన నిందితుడు పానుగంటి చైతన్య నాలుగు నెలల పాటు అజ్ఞాతంలో ఉండి నేరుగా వచ్చి మంగళగిరి కోర్టులో లొంగిపోయారు. పానుగంటి చైతన్య ఎక్కడ ఉన్నాడన్న విషయం కూడా కనుగొ నకుండా అత్యంత ఉదాశీనత ప్రదర్శించారు.

(ఎ.వి.డి.శర్మ)

రియల్ ఎస్టేట్ అభివృద్ధితో రాష్ట్ర ఆర్థిక స్థితి మెరుగు

గుంటూరు, మంగళగిరి, విజయవాడ భవిష్యత్తులో మెగాసిటీగా మార్పు

నరెడ్కో ప్రాపర్టీషో బ్రోచర్ ఆవిష్కరణలో మంత్రి నారాయణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, విజయవాడ, మంగళగిరి కలిపి భవిష్యత్తులో మెగా సిటీగా మార్పు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. కోటి మంది జనాభాతో కలిసి మెగా సిటీగా రూపొందిస్తామన్నారు. పలకలూరు రోడ్డు గుంటూరు క్లబ్‌లో శనివారం రాత్రి నరెడ్కో ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న ప్రాపర్టీ షో బ్రోచర్‌ను మంత్రి నారాయణ ఆవిష్కరించారు. ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, నసీర్ అహ్మద్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ భవిష్యత్తులో గుంటూరు, విజయవాడ, మంగళగిరి కలిసి మెగాసిటిగా మారతాయన్నారు. ఇందుకు తగ్గట్టుగా మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని అయినా అభివృద్ధి ఆగకుండా చూస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న టిడ్కో గృహాలు పూర్తి చేయటానికి కూడా నిధులు లేవన్నారు. హడ్కో ద్వారా నిధులు తీసుకు రావటానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడమే దీనికి కారణం అన్నారు. మున్సిపాలిటీల పర్యటనకు వెళ్లాలంటే నిధులు అడుగుతారు వెనుకంజ వేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక రంగం పురోగమనానికి స్థిరాస్తి రంగం చాలా కీలకం అన్నారు. లే ఔట్ అనుమతులు విషయంలో చాలా సడలింపులు తెస్తున్నామని తెలిపారు. దేశంలో కల్లా సరళతరమైన విధానాలు వస్తాయన్నారు. స్థిరాస్తి రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందన్నారు. గుంటూరులో ఉన్న తాగునీరు, పార్కులు, వీధి వ్యాపారులు సమస్యలు, పార్కింగ్ సమస్యలపై దృష్టి పెడతామన్నారు. అనధికార నిర్మాణాలు, లే అవుట్ ల పై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక స్థితి పెరగాలంటే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందాలన్నారు. రియల్ ఎస్టేట్ రంగం అభివద్ధి చెందేలా చేయాలని చంద్రబాబు నాయుడు తనకు తరచూ చెబుతుంటారని తెలిపారు.

బైక్‌లు, ఆటోలకు జాతీయ హైవే పై అనుమతి లేదు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు, రహదారి భద్రతకు సంబంధించిన అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సంబంధిత శాఖలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలసి పాల్గొన్నారు. జిల్లాలో గత మూడు నెలల్లో జరిగిన రహదారి ప్రమాదాలను విశ్లేషించి ప్రమాదాలు నివారించడానికి సూచనలు అందించారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై ఆర్‌అండ్‌బి, జాతీయ రహదారులు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్, మున్సిపల్ , వైద్యారోగ్య శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించి తదుపరి జరిగే సమావేశం నాటికి యాక్షన్ టేకెన్ రిపోర్టును ఖచ్చితంగా అందిం చాలన్నారు. నేషనల్ హైవేపై ద్విచక్ర వాహనాలు, ఆటోలు తిరగకుండా సర్వీస్ రోడ్‌లో మాత్రమే తిరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్ర, పంచాయతీ, ప్రదాన రహదారులపై ప్రమా దాలకు కారణమయ్యే బ్లాక్‌స్పాట్‌ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవ టంతోపాటు, రహదారులకు అవసరమైన మరమ్మతు పనులు నిర్వహించాలన్నారు. నేషనల్ హైవేపై ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌తోనే ప్రయాణించే విధంగా నిబంధనలు అమలు చేయాలన్నారు. నేషనల్ హైవేపై ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అత్యవసర సహాయం కోసం నేషనల్ హైవే అథారిటీ వారి హెల్ప్‌లైన్ నెంబర్ 1033కి ఫోన్ చేసి, తగిన సహాయం పొందవచ్చన్నారు. గుంటూరు నగరంలో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ అన్నిటినీ మరమ్మతులు చేసి వాటన్నిటిని కూడా వినియో గంలోకి తీసుకు వచ్చేందుకు జిఎంసి అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. కాజా దగ్గర కృష్ణమందిరం సమీపంలో నేషనల్ హైవే సర్వీస్ రోడ్ విస్తరణకు స్థల సేకరణ వేగవంతం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాటాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగి నప్పుడు బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వ హాస్పటల్‌తో పాటు ప్రైవేట్ హాస్పిటల్స్‌ని కూడా ఎంప్యానల్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్.ఇ శ్రీనివాసమూర్తి, డిటిసి కే.సీతారామిరెడ్డి, యంటీయంసీ కమిషనర్ ఆలీమ్ బాష , పంచాయతీ రాజ్ ఎస్.ఇ జి. బ్రహ్మయ్య , జాతీయ రహదారులు పీడీ టి.పార్వ తీశం, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్. వి.రమణ పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో కెఎల్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఈనెల 11, 12 తేదీల్లో విజయవాడలో సిబిఎస్ఇ వారు నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శలనో అత్యంత ప్రతిభ చూపించారాని పాఠశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రాద్ తెలిపారు. ఈ ప్రదర్శనలో కెఎల్‌పి విద్యార్థులు కె.తేజస్విని, సిహెచ్.ప్రజ్వల, ఉపాధ్యాయులు కె.నవీన్ కుమార్ సహకారంతో రూపందించిన సెన్సార్, మైక్రో కంట్రోలర్స్ ఉపయోగించి ఊహించని వర్షాల నుంచి వరి పంటలను రక్షించటం అనే నమూనాకు మొదటి బహుమతి వచ్చిందన్నారు. ప్రిన్సిపాల్ జి.రత్తయ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని రకరకాల సెన్సార్లు, మైక్రో కంట్రోలర్లు తయారు చేయటానికి విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు సెక్రెటరీ, ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

కోలాహలంగా వివిఐటి బాలోత్సవ్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ తెలుగు బాలల పండుగ 'వివిఐటి బాలోత్సవ్ 2024' వేడుకలు నంబూరులోని వివిఐటి ఇంజినీరింగ్ కాలేజిలో చిన్నారుల కేరింతలతో రెండవ రోజు కోలాహలంగా సాగాయి.రెండవ రోజు పెద్ద సంఖ్యలో సందర్శకులు హాజరు కావడంతో బాలోత్సవ్ ప్రాంగణం సందడిగా మారింది. 230 పాఠశాలల నుండి 2500 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. శనివారం జానపద నత్యాలు, నాటికలు, సంగీతం తదితర అంశాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 250 జానపద నత్యాలు వేదికల వద్ద సందడిగా సాగాయి. బాలబాలికలచే ప్రదర్శించిన 31నాటికలు చిన్నారులకు సమాజంపట్ల వున్న ధృక్పధాన్ని సామాజిక అవ గాహనను వెలికితీసే విధంగా ఉన్నాయి. సమాజానికి హితవు పలికే విధంగా విద్యార్థుల ప్రదర్శించిన నాటికలు ప్రత్యేకంగా ఆకట్టుకు న్నాయి. కథ, కవిత, లేఖా రచనలు వారిలోని సజనాత్మకతను వెలికితీసాయి. పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు అనుభవాల మార్పిడి కోత్తధనం నేర్పించటానికి ఉపయోగపడేలా న్యాయ నిర్ణేతలు ప్రత్యేక బోధనలు చేశారు. వాద్య సంగీతంలోని రాగప్రధానం, తాళ ప్రధానం, ఆహుతులను ఆకట్టుకు న్నాయి. బాలోత్సవ్ రెండవ రోజున మూర్ఖులైన రాజకుమారులకు లోకజ్ఞానం నేర్పడానికి విష్ణుశర్మ అనే మేధావి చెప్పిన కథాసమూహారము పంచతంత్రం తెలుగు అనువాద గ్రంథం వివిఐటి 32వ ప్రచురణ వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్‌తో పాటు, కొత్తగూడెం బాలోత్సవ్ సృష్టికర్త డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు, బాలోత్సవ్ పోటీల విజేతలు ఆవిష్కరించారు.

చలపతి ఫార్మసీలో కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఫార్మసీ కళాశాలలోని కల్చరల్ కమిటీ, పూర్వ విద్యార్థుల సంఘం, ఐ.పి.ఎ. లాం లోకల్ శాఖ సంయుక్తంగా చలపతి ప్రాంగణంలో శనివారం 'బిట్స్ వగాంజ' పేరుతో కల్చరల్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈఉత్సవంలో విద్యార్థుల సజనాత్మకత, ప్రతిభకు ప్రాధాన్యతనిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంజని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ వి.బాలభాస్కరరావు, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల నాట్కో క్యాన్సర్ సెంటర్ కో.ఆర్డినేటర్ వై.అశోక్‌కుమార్ హాజరయ్యారు. ఈకార్యక్రమానికి చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ ఈ ఫెస్ట్‌లో 18 కళాశాలల నుండి మొత్తం 734 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. విజేతలను వై.వి. ఆంజనేయులు అభినందించారు.